మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పత్రీజీ ఆశయాలు సాధిద్దాం..!



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** ధ్యాన గురువు పత్రీజీ ఆశయాలు సాధిద్దామని పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్టు జనరల్ సెక్రెటరీ మారం శివప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో న్యూవిజన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. ధ్యాన, శాకాహార,పిరమిడ్ జగత్ పత్రీజీ లక్ష్యమని దీనికోసం పిరమిడ్ మాస్టర్లు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పిరమిడ్ నిర్మాణానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికోసం పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రూ. 10 లక్షలు ప్రకటించారని గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం నాటికి పిరమిడ్ నిర్మాణం ఏర్పాటు అవుతుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ తీర్చి దిద్దుతున్నామన్నారు. ధ్యాన అహింసాయుత మెగా శాకాహార ర్యాలీ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పిరమిడ్ అంతకు ముందు స్పిరుచ్యువల్ సొసైటీస్ ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణ దేవాలయం కమాన్ నుంచి శాకాహార ర్యాలీ ప్రారంభం కాగా న్యూటౌన్, బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, రైల్వే స్టేషన్ మీదుగా కొనసాగింది శాకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పట్టణ ప్రధాన రహదారి గుండా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ కరపత్రాలు పంచుతూ ర్యాలీగా వెళ్లారు. అన్ని ప్రాణుల్లో దేవుడు ఉన్నాడని అన్ని జీవుల్లో దైవత్వం ఉంటుందని ఏ ప్రాణిని చంపొద్దు అని పలువురు వక్తలు అన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన పిరమిడ్ మాస్టర్లకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, రామకృష్ణ, సాయిబాబా, పాట్రన్‌వైడి గుప్తా, శివప్రసాద్, సత్యనారాయణ రాజు, సూర్యప్రకాష్, ప్రవీణ్, విజయభాస్కర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నవకాంత్, భూపతిరాజా,యాదిరెడ్డి, మంజుల, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల అవినీతిపై ముఖ్యమంత్రి నోరు విప్పాలి...

- మంత్రులు అవగాహన రహిత ప్రకటనలు మానుకోవాలి
- మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాగం జనార్ధన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాజెక్టులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పూర్తి ఆధారాలతో ముఖ్యమంత్రికి లేఖలు రాసిన నోరు విప్పడం లేదని మాజీ మంత్రి, కాంగ్రెస్‌పార్టీ నాగంజనార్ధన్‌రెడ్డి మండపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2015సంవత్సరం జూన్ మాసంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ఉమ్మడి జిల్లాలోని కర్వేనా ప్రాంతంలో శంకుస్థాపన చేసిన సందర్భంలో స్వయంగా సీఎం కేసీఆర్‌కు 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో సాగునీరు, తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడంతో పాటు 30 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇప్పటికి 90 మాసాలు గడిచిన ఎందుకు ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేదని నిలదీశారు. భూనిర్వాసితులకు ఎక్కడా లేని విధంగా నష్ట పరిహారం చెల్లించడంతో పాటు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని, నిండు బహిరంగ సభలో వాగ్దానం చేశారని, నేటికి దానిని అమలు చేయలేదని విమర్శించారు. 2016లో అంచనాలను పెంచి టెండర్లను ఆహ్వానించారని, ఏదుల రిజర్వాయర్‌లో 9 మోటార్లుకు 803,61 కోట్లకు టెండర్ వేయగా ప్రభుత్వం మాత్రం 2436.95 కోట్లు చెల్లించారని, ఇంత అవినీతికి పాల్పడటం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమంలో 369 మంది పోలీసులు తూటాలకు బలయ్యారని, మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా ప్రాణ త్యాగాలను చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే 9 సంవత్సరాల పాలనలో చేసిన అవినీతి, అక్రమాలపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. నేడు మంత్రులు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రజలకు తాగునీటిని అందించేందుకు నిర్మిస్తున్నట్లు ప్రకటించారని, దీనిపై ముఖ్యమంత్రి స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలపై ముఖ్యమంత్రికి, ప్రధానికి లేఖలు రాస్తామని, అవినీతి పరులను జైలుకు పంపే వరకు వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, సీనియర్ నాయకులు నారాయణగౌడ్, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, తాడూర్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య, నాయకులు మల్లేష్, బాలగౌడ్, అహ్మెద్ పాష, సత్యం తదితరులు ఉన్నారు.

## నవగ్రహాల నూతన దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** బిసి కాలనీ 8వ వార్డు కౌన్సిలర్ జయమ్మ కోటేష్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, నవగ్రహాల నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ మహోత్సవానికి ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే, ఆలయ ఛైర్మన్‌లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, నవగ్రహాల నూతన దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే,ఛైర్మన్ భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిసి కాలనీ నిర్మాణం అవుతున్న కమ్యూనిటి హాల్ (ఫంక్షన్ హాల్)ను ఎమ్మెల్యే, ఛైర్మన్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆశీస్సులతో గద్వాల టౌన్, వార్డు ప్రజలందరికి సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. హిందూధర్మాన్ని కాపాడాలి, దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని వార్డులో పూజించడం వల్ల శాంతి నెలకొల్పి వార్డు ప్రజలందరు కలిసి మెలసి ఉండాలని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు కావాలని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్, వీరేష్, చిన్న, చందు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు పరిరక్షించడంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పాత్ర కీలకం:ఎస్‌పి



మాట్లాడుతున్న ఎస్పీ వెంకటేశ్వర్లు

**నారాయణపేట ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎలాంటి మత ఘర్షణలు జరగకుండా పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టడానికి గ్రామాలలో డబ్బు, మదనయం ఇతర విలువైన వస్తువుల సరఫరాపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, 10వ తేదీన ఎన్నికల సందర్భంగా బార్డర్ గ్రామాలలో దొంగ ఓట్లు వేసే అవకాశమున్నందు వాటిపై పూర్తి నిఘా ఏర్పాటు చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రాంలాల్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికోసం కృషి చేస్తా..

### జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



గ్రామస్తులతో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలోని ప్రజలతో కలిసి సమావేశమై గ్రామంలో సమస్యలను జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చొరవ చూపాలని అధికారులను ఆదేశించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యని సర్పంచ్ అంజి గ్రామస్థులు కోరారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గ్రామస్తుల మనవి మేరకు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామస్తులు, సర్పంచ్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మినిగి ఆంజనేయులు, రాజు, సోమన్న, రమేష్ గ్రామస్తులు ఉన్నారు.

# ఉన్న మాటంటే ఉలుకెందుకు..!



- 2014కు పూర్వమే రామన్‌పాడు, కోయిల్‌సాగర్ నుంచి తాగునీరు..
- కాంగ్రెస్ అంటే భయం లేకుంటే ముందస్తు అరెస్టులు ఎందుకు..?
- మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 07 ప్రభాతవార్త :** గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు మంత్రులన్న సోయి లేకుండా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి రేవంత్‌రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకుని నిన్న బిఆర్ఎస్ నాయకులు సభ పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి వ్యవహరించిన తీరు, వారి మాట తీరుచూస్తే మీరు మంత్రులా అనే సంశయం కలుగుతుందన్నారు. మొన్న మహబూబ్‌నగర్ మీటింగ్‌లో మంత్రులుగా చెప్పుకునే శ్రీనివాస్‌గౌడ్, కెటిఆర్ మాట్లాడిన తీరును చూస్తే ఎవరు థర్డ్‌క్లాస్ వాళ్లు అనేది ప్రజలకు అర్థమవుతుందన్నారు. మంత్రులు మాట్లాడుతున్న భాషను చూసి తెలంగాణ ప్రజలు వారి నాలుకలు చీరేయడానికి సిద్ధమైన విషయాన్ని మర్చిపోయి, సోయి లేకుండా మాట్లాడడమనేది వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి స్థానిక మంత్రి గురించి, తన సోదరుడు చేసిన, చేస్తున్న అక్రమాల గురించి ఒక్కమాట మాట్లాడితేనే ఉలిక్కిపడుతున్నారని, ఇది జస్ట్ శాంపిల్ మాత్రమేనని, అసలు పండుగ ముందుందని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక మంత్రి అక్రమాలను, అరాచకాలను మహబూబ్‌నగర్ ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. ప్రజలు స్థానిక మంత్రిని డిపాజిట్ కూడా రాకుండా ఓడించే సమయం ఎంతో దూరంలో లేదని జిఎంఆర్ ఫైర్‌అయ్యారు. రేవంత్‌రెడ్డి గురించి అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు ఖబర్దార్ అంటూ మండిపడ్డారు. అదేవిధంగా ఐటి మినిస్టర్ కెటిఆర్ అబద్దాలు మాట్లాడడంలో తండ్రిని మించిన తనయుడుగా పేరు సంపాదించుకున్నారని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని, దాచుకుని ఇక్కడ మహబూబ్‌నగర్‌కు వచ్చి అసలు విషయాలు గాలికి వదిలేసి, అవగాహన లేమితో మాట్లాడుతన్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌కు తాగునీరు కోయిల్‌సాగర్ నుండి రామన్‌పాడు నుండి 2014కు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్న అవగాహన లేకుండా మైకుందని థర్డ్‌క్లాస్ మాటలు మాట్లాడితే ఎలా కెటిఆర్ అంటూ నిలదీశారు. అసలు మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టుల విషయంలో నేనే నీకు ఛాలెంజ్ చేస్తున్నా 2014 తర్వాత మీరు కట్టిన ప్రాజెక్టులు ఎక్కడున్నాయి? మీరు ఇచ్చిన నీళ్లు ఎక్కడున్నాయి నీకు చూయించే దమ్ముందా అంటూ సూటిగా నిలదీశారు. అవగాహన లేమితో, అహంకారంతో మాట్లాడితే సరిపోదు కెటిఆర్ కొంచెం చరిత్ర, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. అసలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కట్టిన ప్రాజెక్టులు సరళసాగర్, కోయిల్‌సాగర్, జూరాల, కెఎల్ఐ, శంకరసముద్రం, నెట్టెంపాడు భీమా ఫేజ్ 1,భీమా ఫేజ్ 2 తదితర భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ అన్న అవగాహన కెటిఆర్‌కు లేకపోవడం ఆయన అవగాహన లేమికి నిదర్శనమని అన్నారు. మీ ప్రభుత్వం హయాంలో మీ నాన్న పాలమూరు రంగారెడ్డి పథకానికి కరివెన దగ్గర 2015లో శంకుస్థాపన చేస్తే 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. దాంట్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డ స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి నీ కంటే వయసులో పెద్దవాడైన నీకాళ్లు మొక్కిన విషయాన్ని ప్రజలెవరు మర్చిపోలేదని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 35 వేలకు పైచిలుకు నిరుద్యోగులు ఉన్న నిరుద్యోగుల గురించి, నిరుద్యోగ సమస్య గురించి కెటిఆర్ మాట్లాడకపోవడానికి చూస్తుంటే నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత చులకనగా చూస్తుందో అర్థం అవుతుందన్నారు. నిన్న, మొన్న రైతులు అకాల వర్షాలు వల్ల రైతుల ఇబ్బందులు పడుతుంటే, నీ మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులపై కొందరి ఎమ్మెల్యేలపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తే దాని గురించి నోరెందుకు మెదపలేదని ప్రశ్నించారు. స్థానిక మంత్రి జర్నలిస్టుల సోదరులకు డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని పలు వేదికలలో హామీలిచ్చి నిన్న ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ముఖ్యంగా నిన్న దివిటిపల్లి వద్ద ఐటి కారిడర్ ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి ఒక ఐటి సంస్థను కూడా నెలకొల్పకపోను, పర్యావరణానికి హాని కలిగించే, ఎనిమిది రాష్ట్రాలు తిరస్కరించిన అమర్ రాజా బ్యాటరీ సంస్థను నెలకొల్పి ప్రగల్భాలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మంత్రులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నిజంగా నిజాయితీపరులు అయి ఉంటే, నిజంగానే మహబూబ్‌నగర్ డెవలప్ చేసి ఉంటే మీ రాకను పురస్కరించుకుని ముందస్తు అరెస్టులు చేయకపోతుండ్రి అని తెలిపారు. మీరు మోసాలకు పాల్పడ్డారు. కాబట్టే అధికార ముసుగులో అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే ఎక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తారనే భయం, ఆలోచనతో అధికారం అడ్డం పెట్టుకుని ముందస్తు అరెస్టులు చేయించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేందర్‌రాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జహీర్ అక్తర్, ఎస్సీ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె.చంద్రశేఖర్, మహబూబ్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటన్న పాల్గొన్నారు.

## నేడు దేవరకద్ర ఆర్‌ఓబి వంతెన ప్రారంభం..!

- హాజరుకానున్న 3 మంత్రులు
- ఇక రవాణాసమస్యలకు చెక్
- ఎమ్మెల్యే ఆల కృషితో త్వరితిగతిన పనులు
- రూ.24 కోట్లతో నిర్మాణం



దేవరకద్రలో నిర్మించిన ఆర్‌ఓబి వంతెన

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-రాయచూర్ అంతరాష్ట్ర రహదారిపై నిర్మించిన దేవరకద్ర ఆర్‌ఓబి వంతెనను సోమవారం ప్రారంభించనున్నారు.దీంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో జరిగే ఈ వంతెన ప్రారంభోత్సవానికి రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రులు నిరంజనరెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డిలు హాజరుకానున్నారు.ఈ వంతెనను దాదాపు రూ.24కోట్లతో నిర్మించారు.

**రవాణా సమస్యలకు చెక్..** దేవరకద్ర ఆర్‌ఓబి వంతెనను ప్రారంభిస్తుండటంతో దేవరకద్రలో రవాణాపరంగా ఎదురయ్యే సమస్యలకు ఇక చెక్ పడనుంది.దేవరకద్రలో ఆర్‌ఓబి వంతెన లేకపోవడంతో వాహనథోధకులు,ప్రయాణికులు,ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు.కర్నూల్-హైద్రాబాద్ రైల్వేలైన్ పై ఈ రాయచూర్ అంతరాష్ట్ర రహదారి ఉండటంతో ఎప్పుడు పడితే అప్పుడు మాటి మాటికి రైల్వేగేటు పడేది.దీంతో దీనివల్ల ఎదురయ్యే సమస్య అంతాఇంతా కాదు.ఒక్కోసారి రైళ్ళ క్రాసింగ్ ఉంటే దాదాపు అర గంటపాటు గేటు పడేది.దీంతో రైల్వేగేటు కారణంగా వాహనోధకులు దేవరకద్ర మీదుగా ప్రయాణం చేయాలంటే భయపడేవారు. అంతరాష్ట్ర రహదారి కావడంతో ఈ మార్గంలో ప్రతి రోజు వందలాది వాహనాలు వెళ్తుంటాయి.ఆర్‌ఓబి వంతెన ప్రారంభిస్తుండంటంతో ఇక మీదట ఆ సమస్య ఉండదు.దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

**ఎమ్మెల్యే ఆల కృషితో త్వరితిగతిన పనులు..** దేవరకద్ర ఆర్‌ఓబి వంతెన నిర్మాణపనులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృషితో త్వరితగతిన పూర్తయ్యాయి.కొన్ని కారణాల వద్ద గతంలో వంతెన నిర్మాణపనులు ఆగిపోయాయి.అప్పుడు ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి నిధులను మంజూరు చేయించుకొన్నారు.దీంతో వంతెన పనులు త్వరగా పూర్తయ్యాయి.ఈ వంతెన వెనుక ఎమ్మెల్యే ఆల కృషి చాలా ఉందని చెప్పవచ్చు. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యే ఆల చేసిన కృషిని అభినందిస్తున్నారు. స్థానిక సంతబజారు నుంచి పాతబస్టాండు,కొత్తబస్టాండు మీదుగా కొత్త సినిమాటాకీసువరకు ఈవంతెనను నిర్మిస్తున్నారు. ఈ వంతెన ఉన్నప్పటికి పాత రైల్వే గేటును మాత్రం అలాగే ఉంచాలని ప్రజలు,వ్యాపారస్థులు కోరుతున్నారు.లేనిచో చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు.

**ఎమ్మెల్యే చొరవతో కలసాకారం:**
**కుర్వ రాధాకృష్ణ,బీఆర్ఎస్ యూత్‌నాయకుడు**



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృషి వల్లే దేవరకద్ర ఆర్‌ఓబి వంతెన నిర్మాణ పనులు త్వరగా జరిగాయి.ఈ వంతెను ప్రారంభిస్తుండటంతో ఎన్నోరోజులుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది. వంతెన లేక గతంలో వాహనహోధకులు,ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడేవారు.ఇక మీదట రవాణాపరంగా ఎటువంటి సమస్య ఉండదు.ఈ విషయంలో ఎమ్మెల్యే ఆలకు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు. ఎమ్మెల్యేకు ఎప్పుడు రుణపడి ఉంటాం.

## యువతీ యువకులకు ఉచిత శిక్షణ తరగతులు..



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మే07 ప్రభాతవార్త:** 18నుండి30 సంవత్సరాలలోపు యువతకు ఐసిఐసిఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ప్రాజెక్టు కింద కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి ఆఫ్ ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ పదవ తరగతి పూర్తి చేసుకున్న యువతీ, యువకులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే యువతీ, యువకులకు హైదరాబాద్ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి ఫర్ ఐసిఐసిఐ (సిఎర్ఆర్) ఆధ్వర్యంలో రెండు రకాల నైపుణ్యమైన శిక్షకులచే ఒక్కటి ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్, రెండవది సెల్లింగ్ స్కిల్‌పై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులు 72 రోజులు ఉంటాయని అన్నారు. 72రోజుల కోర్సులో 50రోజులలోనే విద్యార్థి నైపుణ్యం బట్టి తప్పనిసరిగా కార్పోరేట్ స్థాయి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు పది క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణలో ఉచితంగా ఇంగ్లీష్ స్పీకింగ్, రూమింగ్సాఫ్ట్ స్కిల్స్, బసిక్ ఆఫ్ కంప్యూటర్, అకౌంట్స్, ట్యాలీ, సేలింగ్ స్కిల్స్ ఇలా అనేక రకాల ఒకేషనల్ స్కిల్స్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్స్ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన యువతకు టెలికలింగ్, ఆటోమొబైల్, బ్యాంక్‌లు అనేక రకాల కార్పోరేట్ సంస్థలలో తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. శిక్షణ పొందే విద్యార్థులకు డ్రెస్‌కోడ్, షూలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. హైరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీకి సమీపాన ఐసిఐసిఐ ఫౌండేషన్‌లో నేరుగా సంప్రదించాలని ఈనెల 10వ తేదీలోపు విద్య అర్హత సర్టిఫికెట్, ఆధార్‌కార్డు,రెండు పాస్ ఫొటో సైజ్ ఫొటోలు నేరుగా అందజేయాలన్నారు. మరింత సమాచారానికై జిల్లా కలెక్టర్ లేదా జ్యోతి 9652560075, ఉషారాణి 9441425812లను సంప్రదించాలన్నారు.

## నూతన జంటకు అండగా ఉంటా..!

- భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండాలి
- వచ్చే ఏడాది మరింత అంగరంగ వైభవంగా సామూహిక వివాహాలు
- మన్యంకొండ వద్ద సకల సౌకర్యాలు కల్పిస్తాం
- శాంతానారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్టు, శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి చారిటబుల్
- ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు, హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నూతన వదూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** ఒక వివాహం జరిపించాలంటే ఆడబిడ్డల తల్లిదండ్రులు పడే ఆర్థిక కష్టాలు వర్ణణాతీతమని, కొందరు తమ కూతురు పెళ్లికోసం ఆస్తులను అమ్ముకునే పరిస్థితి వస్తున్నదని, అందుకే ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతానారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు జరిపిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం శాంతానారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు, శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మన్యంకొండ అలివేలు మంగతాయారు అమ్మవారి దేవాలయం సన్నిధిలో నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన జంటలు వారి కుటుంబ సభ్యులకు భోజనాలను వడ్డించారు. అనంతరం నూతన జంటలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త జంటలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈసందర్భంగా వధూవరులు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. సామూహిక వివాహాల కోసమే ప్రత్యేకంగా కళ్యాణమండపం నిర్మించామని 100 జంటలు ఒకేసారి వివాహాలు చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. మునులు తపస్సు చేసిన కొండవద్ద పెళ్లి చేసుకోవడం మహాభాగ్యమని, మహిమాన్వితమైన స్థలంలో ఒకేసారి 21 జంటలకు సామూహిక వివాహాలు జరిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాది అమ్మవారి దేవాలయం వద్ద ఏసి కళ్యాణ మండపం రాబోతుందని ఇక్కడ సామూహిక వివాహాలను అంగరంగ వైభవంగా చేస్తామని తెలిపారు. సామూహిక వివాహాల అనంతరం కొత్త జంటను రూపు ఏర్పాటు అయిన తర్వాత అందులో కొండపైకి తీసుకెళ్లి స్వామివారి దర్శనం చేయించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అలివేలు మంగ దేవాలయం సమీపంలో వచ్చే ఏడాది వరకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పెద్ద బడ్జెట్ హోటల్ కం కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామన్నారు. ఇప్పటికే కొండపైన 18 గదుల వసతి సముదాయాన్ని -మిగతా2లో..



నూతన వదూవరులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఆడబిడ్డ పెళ్లికి అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** ఆపద అంటే ఆదుకునే గుణం, శుభకార్యం అంటే ఆర్థికసాయం అందించే మంచితనం కలిగిన వ్యక్తిగా నియోజకవర్గంలో పేరు తెచ్చుకున్నారు. అభిమన్యురెడ్డి, నిత్యం ఏదో రకంగా ప్రజల్లో ఉంటూ వారికి సేవచేస్తూ అండగా నిలుస్తూ నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలో రాజాపూర్ మండలంలోని బిబినగర్ గ్రామ పంచాయితీకి చెందిన పాత్లావత్ లక్ష్మణనాయక్ కూతురు జాహ్నవి వివాహానికి రూ.10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ యువనేత చింపోత అభిమన్యురెడ్డి యువసేన సభ్యులు ఆదివారం పెండ్లి మండపానికి చేరుకుని రూ. 10 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, బీబీనగర్ గ్రామ అధ్యక్షులు బాబీ రాథోడ్, వార్డు మెంబర్లు విజయ్‌కుమార్‌నాయక్, పాండునాయక్, వినోద్‌నాయక్, భాస్కర్‌నాయక్, గోపిచందర్ పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆలతో పాటు రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రులు నిరంజన్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు హాజరుకానున్నారు.అలాగే దేవరకద్రలో జరుగు బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కూడ వారు పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని యంపీపీ కెంగారి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగారి శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్ కోరారు.

## బాధితురాలికి ఎల్వోసిని అందజేసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం రాత్రి బాదితురాలికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎల్వోసిని అందజేశారు. కొంకల్‌కు చెందిన విజయలక్ష్మీ హైద్రాబాద్ లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.అయితే విజయలక్ష్మీ కి ప్రభుత్వం రూ.2.50లక్షల ఎల్వోసిని మంజూరు చేసింది.దీంతో ఆట్టి ఎల్వోసిని విజయలక్ష్మీకి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమానికి యంపీపీ కెంగారి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగారి శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, శివానంద్,కృష్ణయ్య,తుమ్మల శేఖర్‌రెడ్డి,బాల్‌రాజ్,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం

**కల్వకుర్తి,మే 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణగావించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇండ్లు లేని వారికి పక్కా ఇండ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. బిఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెపల్లి జగన్, అనిల్‌గౌడ్, బాలరాజు, సుదర్శన్, అనిల్‌కుమార్, మాలిక్, గ్రామస్తులు రఘురామ్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, కాశిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, వంద్రయ్యగౌడ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి డికె సమరసింహారెడ్డి

**ధరూర్,మే 07 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత డిఆర్ శ్రీధర్ కుమార్తె డా. శ్రీయ సూర్య తేజల వివాహానికి మాజీ మంత్రి డికె సమరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిఆర్ విజయ్‌కుమార్, ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబసభ్యులు,బంధుమిత్రులు పాల్గొన్నారు. పాఠశాల స్థలదాతలకు నివాళులర్పించిన నూతన వధూవరులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలదాతలైన కీ.శే.డి. వీరప్ప, కీ.శే.డిఆర్ బసవరాజు, కీ.శే. గుండ్ల బసన్న విగ్రహాలకు నూతన వధూవరులు డిఆర్ శ్రీయ సూర్యతేజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన ఎన్‌బి నాయుడు
## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌బి నాయుడుతో పాలు పలువురు ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్‌బి నాయుడు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ సేవా సంఘంకు అనేక విధాలుగా ఉపాధి అవకాశాలు కల్పించి విద్యుత్ ఫ్రీగా తమకు ఇవ్వడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతున్న టిఆర్ఎస్‌పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని అదేవిధంగా మక్తల్‌లో కూడా రామన్న అభివృద్ధి పనులకు అందరు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు.



## నిమోనియా వ్యాధితో యువకుడి మృతి

**మక్తల్,మే 07 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం వాడ్వాట్ గ్రామానికి చెందిన గౌతమ్‌గౌడ్ (19) అనే యువకుడు నిమోనియా వ్యాధితో గత నాలుగు రోజుల నుండి పోరాడి ఆదివారం ఉదయం 10 గం.లకు మృతి చెందాడు. నాలుగు రోజుల నుండి మక్తల్ సమీపంలో ఉన్న శ్రీ కరుణ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఆరోగ్యంతో ఉన్నానని చెప్పంతో డిశ్చార్జ్ చేశారు. మళ్లీ ఆదివారం ఉదయం ఊపిరి ఆడకపోవడంతో ఇబ్బంది పడుతున్న యువకుడిని చూసిన తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది ఆక్సిజన్ పెట్టి రాయచూర్‌కు తీసుకువెళ్లండని చెప్పడంతో హుటాహుటిన అంబులెన్స్ సహాయం రాయచూర్ అమర్వేరి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న రెండు నిమిషాలకే గౌతమ్ చనిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు బోరున విలపించారు.

# క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి..

**బిసి కాలనీ యూత్ సమ్మర్**

**స్పెషల్ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్**

**బిసి కాలనీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** గద్వాల టౌన్‌లోని బిసి కాలనీలో వేసవికాలం సందర్భంగా బిసి కాలనీ కౌన్సిలర్ జయమ్మ కోటేష్, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నరు. ఎమ్మెల్యే క్రికెట్ ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడాకారులకు అన్ని రకాలకు సంబంధించిన క్రీడలకు ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి యువకుడు విద్యతో పాటు, క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డీలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో గతంలో క్రీడారంగంలో ఎంతో నైపుణ్యం ప్రదర్శించేవారు. కబడ్డి క్రీడలను గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా





క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

క్రీడాకారులు ఉండేవారు. ప్రతి యువత ఎక్కువగా క్రీడాకారులు ఉండేవారు. ప్రతి యువత చువుతో పాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రీడల వల్ల మనకు శారీరకంగా, మానసికంగా ధృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడల ద్వారా కొన్ని ఉద్యోగాల అవకాశాలు కూడా రావచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కబడ్డితో పాటు క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువ నైపుణ్యం కనబరుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన కనబర్చి మన ఊరు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్ జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరేష్, చిన్న, చందు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ అథ్లెటిక్ దినోత్సవం..

**నారాయణపేట ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** ప్రపంచ అథ్లెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్, మక్తల్ అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్టేడియం గ్రౌండ్ నుండి వందమంది క్రీడాకారులు పురవీధుల గుండా ఆటలు ఆడండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం, వందేమాతరం, భారతమాతాకీ జై, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలు చేస్తూ జాతీయ పతాకాలను చేతబూని అథ్లెటిక్స్ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లాప్రధానకార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ 1996 మే 7న స్వీడన్ నగరంలో ఇంటర్నేషనల్ అమెచూర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రీమో నేబియా ప్రారంభించారని, ప్రపంచ అథ్లెటిక్స్ ప్రాముఖ్యత యువత ఫిట్‌నెస్ ఆరోగ్యంగాపై అవగాహన కల్పించి, మనిషి ఆరోగ్యంగా ఉంటే ప్రపంచం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. చిన్న, పెద్ద వయోబేధం లేకుండా సర్వమానవాళి ఆరోగ్యంగా ఉండాలనేదే ఈ అథ్లెటిక్స్ దినోత్సవ ప్రధాన లక్ష్యం అన్నారు. అథ్లెటిక్స్ ఫర్ ఎ బెటర్ వరల్డ్ అనే ప్రపంచ అథ్లెటిక్స్ డే ముఖ్య నినాదం అని ఆయన చెప్పారు. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం రోజున అనేక దేశాలలో యువతీ, యువకులకు, బాల బాలికలకు అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ మక్తల్ కోచ్ జగదీష్, వేసవి క్రీడా శిక్షణ శిబిరం యోగా కోచ్ అమ్రేష్, ఖోఖో కోచ్ రమేష్‌కుమార్, డి. మందుల సురెందర్, సురెందర్, వందమంది క్రీడాకారులు పాల్గొన్నారు.



అథ్లెటిక్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## అయ్యా మున్సిపాలిటీ అధికారులారా మా బాధలు పట్టించుకోరా..

**మక్తల్,మే 07 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీలోని యాదవ నగర్ నాలుగు, ఐదు వార్డుల మధ్యలో వర్షపు నీరు నిలిచి డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది మహిళలు మురుగు నీటిలో నిలబడి అయ్యా మా బాధలు పట్టించుకోరా అంటూ తమ నిరసనను తెలియజేశారు. మున్సిపాలిటీలను ముచ్చటగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పే పాలకులు కనీసం రోడ్లపై నిలిచిన నీటిని కూడా తరలించలేని దుస్థితిలో మక్తల్ మున్సిపాలిటీ అధికారులు, రాజకీయ నాయకులు ఉన్నారని టాక్స్‌ల పేరుతో వసూళ్లకు రావడం తప్ప కనీస సౌకర్యాలు కలిగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దానికి ఉదాహరణ ఇదే అన్నారు. మా వార్డులో నిలిచిన వర్షపు నీరు నిలవడంతో పందులకు ఆవాసంగా మారిందని రోడ్లపై వెళ్లాలంటే మురుగు నీటితో దుర్వాసన వెదజల్లి రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థ సరిచేసి రోడ్డుపై నిలిచిన మురుగునీరును తరలించాలని లేకుంటే తామంతా కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.



రోడ్డుపై నిలిచిన మురుగునీరు

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఉండవెల్లి ఎస్పై బాలరాజు

**ఉండవెల్లి,మే 07 ప్రభాతవార్త :** ఉండవల్లి మండల పరిధిలోని తక్కశిల గ్రామంలో ఆదివారం ఉమామహేశ్వ లింగేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఎస్పై బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసుకుని రైతులు సంతోషంగా గడపడం మంచి శుభ పరిణామమని పోటీలలో గెలుపోటములు సహజమేనని ఉండవల్లి ఎస్పై బాలరాజు అన్నారు. నాలుగు పళ్ల విభాగంలో మొదటిరోజు 10 జతలు పాల్గొనగా అందులో ఐదు జతల ఎద్దు యజమానులను విజేతలూ ఎంపిక చేశారు. బైరపోగు బుల్స్ పంచలింగాల మొదట బహుమతి రూ. 40 వేలు, అడవన్న రాజోలి రెండవ బహుమతి రూ. 30 వేలు, మూడవ బహుమతి రామకృష్ణ బనగానపల్లి రూ. 20వేలు, నాలుగో బహుమతి షేక్‌మైమున్నా 15 వేలు, 5వ బహుమతి బిఎల్ కేబుల్ వెంకటగిరి కర్నూల్ జిల్లా 10 వేలు, గ్రామ కమిటి సభ్యులు హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దేవమ్మ,సర్పంచ్ ఏదన్న, మధురెడ్డి, రవికుమార్‌రెడ్డి, వి. సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎస్పై

# నూతన జంటకు అండగా ఉంటా..!

మొదటిపేజీ తరువాయి భాగం...

నిర్మించామని ఇంకా 20 గదుల సముదాయాన్ని కూడా నిర్మిస్తామని తెలిపారు.

**నేను అండగా ఉంటా...**

ఆదివారం సామూహిక వివాహాలు జరిగిన 21 జంటలకు తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వారితో త్వరలో తమ నివాసంలో సహపంక్తి భోజనం చేసి వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే కాకుండా వారికి త్వరలో రాబోయే పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. భార్యాభర్తలు తమ జీవితకాలం అన్యోన్యంగా జీవించాలని మంత్రి సూచించారు.

**లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు...**

మన్యంకొండలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ సతీసమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అలహరి మధుసూదన్‌తో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డిసిసిబి ఛైర్మన్ వెంకటయ్య, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, సింగిల్‌విండో ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిపి సుధాశ్రీ, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ కొండా బాలయ్య, నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, రవిందర్‌రెడ్డి, రమణారెడ్డి, కరుణాకర్‌గౌడ్, ప్రమోద్‌కుమార్, సర్పంచ్ చంద్రకళ, మన్యంకొండ వంశపారంపర్య ధర్మకర్త అలహరి మధుసూదన్,ట్రస్టు బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి, చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ఎంవి సుబ్బయ్య, మేడిశెట్టి వేణుగోపాల్, లోకయ్యగౌడ్ పాల్గొన్నారు.

## మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**మీసాల నాగరాజు, జెట్టి సూర్యనారాయణ**

**వీపనగండ్ల,మే 07 ప్రభాతవార్త :** మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఈనెల 21న కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్సీలలో ఉండే 59 కులాల ప్రజలందరు హాజరై విజయవంతం చేయాలని, తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ పిలుపు మేరకు ఆదివారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాల, మాదిగ,ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కరపత్రన్ని తెలంగాణ దండోరా రాష్ట్ర యువసేన ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, వనపర్తి జిల్లా మాల మహానాడు నాయకులు జెట్టి సూర్యనారాయణ చేతులమీదుగా విడుదల చేయడం జరిగిందని కల్మూరి రాములు మాదిగ తెలిపారు. ఈసందర్భంగా కరపత్రాల ఆవిష్కరణకు హాజరైన ముఖ్యులు మాట్లాడుతూ దళిత నాయకులందరు ఒక్క తాటిపైకి రావాలని మాల, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా మన కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమంలో గడ్డల కురుమయ్య, మీసాల గంగూలీ, గడ్డమీది రాధాకృష్ణ, మీసాల శివ,నాని పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ బిసి విద్యార్థి జెఎసి నూతన కమిటి ఎన్నిక

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** బిసి పొలిటికల్ జెఎసి తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ నేతృత్వంలో పాలమూరు యూనివర్సిటి బిసి విద్యార్థి జెఎసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటిలో బిసి విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి బిసి విద్యార్థి జెఎసి అధ్యక్షునిగా తాయప్ప, ఉపాధ్యక్షునిగా నాగరాజు, రజినీకాంత్, కోశాధికారిగా శ్రీవిద్య, రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా శివ, ఆంజనేయులు, నర్సింలు, కార్యదర్శులుగా శ్రీహరి, అజయ్‌బాబు, వెంకటేష్, గంగాదర్,యోగేశ్వర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను రాచాల శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి నాయకులు పులిందర్‌గౌడ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ మాజీ హోం మినిస్టర్, ఏపీ మాజీ గవర్నర్ సుశీల్‌కుమార్ షిండెను కలిసిన ప్రముఖ కాంట్రాక్టర్

**కల్వకుర్తి, మే 07 ప్రభాతవార్త:** జాతీయ మాజీ హోం మినిస్టర్, ఏపీ మాజీ గవర్నర్ సుశీల్‌కుమార్ షిండెను ఆదివారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తిరుమల తిరుపతి ప్రసాదాన్ని అందించారు. అదే విధంగా మాజీ రాజ్యసభ సభ్యులు, సీని నటులు మోహన్‌బాబును కూడా కలిసి శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో దారోజుఅశోక్ ఉన్నారు.

## ఎస్సెస్సీ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం...

**కల్వకుర్తి, మే 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాద పూజ నిర్వహించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను బహుకరించారు. అనంతరం ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకొని అప్పటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు వెంకటయ్య, సుధాకర్, హేమచంద్రుడు, సురేందర్, పూర్వ విద్యార్థులు నంబి శంకర్, వినోద్‌రెడ్డి, సుఖజీవన్, నాగేంద్రం, ప్రత్యూష, ప్రమీల, జ్యోతి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఏకలవ్య ప్రవేశ పరీక్ష

**వెల్దండ, మే 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలో ఏకలవ్య విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 360 మందికి 320, 7,8,9వ తరగతుల్లో 186 మందికి 169 మంది విద్యార్థులు హజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఆర్సీఓ నాగర్జునరావు పరిశీలించారు.

## వివాహ వేడుకలకు హాజరైన జడ్‌పి ఛైర్మన్

**కెటిదొడ్డి,మే 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతలకుంట, సుల్తాన్‌పురం, మల్లాపురం, పాగుంట గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో జోగులాంబ గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట సర్పంచ్ రాజు, ఇమ్మానుయేల్,ధరూం, రవి, జనార్ధన్, జంబయ్య, కృష్ణ , తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**వెల్దండ,మే 07 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1999-2000లో విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న విద్యార్థులు ఘనంగా ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించారు.ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకొని అనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు.ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మాచారి, జగన్మోహనాచారి, పూర్వ విద్యార్థులు రమేష్, ప్రసాద్, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్, లక్ష్మినారాయణ, జగదీశ్వర్, పాండు, నర్సింహ్మా, మల్లేష్, శోభ, సంతోష, నిర్మల, విజయమ్మ తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** తాగుడుకు బానిసై భార్యతో కొట్లాడి మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జడ్చర్ల మండలంలోని నసరుల్లాబాద్ తండాలో చోటు చేసుకుంది. సిఐ రమేష్‌బాబు కథనం మేరకు నసరుల్లాబాద్ తండాకు చెందిన ప్రదీప్ (27) తరచు భార్యతో గొడవపడేవాడు. ఈక్రమంలో ఈనెల 2న భార్య సుశీలతో గొడవపడి పురుగుమందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రిలో చేర్పించారు.గత మూడు రోజులుగా చికిత్స పొందుతూ వైద్య చికిత్సకు ఆరోగ్యం సహకరించకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నారాయణపేట ప్రతినిధి,మే 07 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామంలో కీ.శే. మెతుకు ఆంజనేయులు జ్ఞాపకార్థం డా. ప్రసాద్‌శెట్టి, డా. దీపికాశెట్టి ఆధ్వర్యంలో సునంద ఆసుపత్రి తరపున నిర్వహించిన హెల్త్ క్యాంపు విజయవంతమైంది. 250+కి పైగా పేషంట్స్ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. డా. ప్రసాద్‌శెట్టి, వైద్య బృందానికి యువకులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి. హన్మంతు, సిపిఎం నాయకులు పి. శివకుమార్‌లు పూలమాలలతో సత్కరించారు. ఇంతటి గొప్ప చదువులు చదివి సొంత ఊరి ప్రజలకు ఉచిత వైద్యసేవలు చేయడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు పలువురు గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

## సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోండి:సర్పంచ్

**వీపనగండ్ల,మే 07 ప్రభాతవార్త :** వికలత్వ ధృవీకరణ పత్రాల కోసం అర్హులైన కొత్తవారు రెన్యువల్ చేసుకునే వారు మీ ఆధార్ కార్డు, పాస్ ఫొటో,మీఫోన్, పాత సదరం సర్టిఫికెట్ తీసుకుని తేదీ 08.05.2023 రోజున మీ సమీపంలో ఉన్న మీ సేవ సెంటర్లలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకోవాలని సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి తెలిపారు. రసీదులో ఉన్న తేదీ ప్రకారం వనపర్తి ఏరియా జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లు చెక్‌చేసి వికలత్వ ధృవపత్రాలు ఇస్తారు. కావున వికలత్వ సర్టిఫికెట్ తీసుకోవాలనుకునేవారు మండల కేంద్రంలో ఎవరైనా ఉంటే మీసేవలో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం గ్రామ సచివాలయాన్ని సందర్శించాలని కోరారు.

## వివాహ వేడుకలకు హాజరైన యువజన నాయకులు కిశోర్

**ఉండవెల్లి,మే07 ప్రభాతవార్త:** ఆదివారం ఉండవెల్లి మండలం కంచపాడు గ్రామంలో జరిగిన రవి కుమార్తె స్రవంతి వెడ్స్ మహేష్‌బాబుల వివాహానికి అలంపూర్ చౌరస్తాలోని ఎజిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మారమునగాల గ్రామానికి చెందిన వెంకటరమణగౌడ్ కుమారుడు హరికృష్ణ వెడ్స్ శైలజల వివాహానికి, మాజీ జడ్పీటిసి వరన్నగౌడ్ కుమార్తె మానస ధీరజ్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి పోరాట స్ఫూర్తితో పనిచేయాలి : వడ్డేపల్లి


అల్లూరి సీతారామరాజుకు నివాళులు అర్పిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

మూసాపేట, మే 7, ప్రభాతవార్త : స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటీషర్ల తూటాలను ఎదురించి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీజేపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాళులు అర్పించారు. ఆదివారం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధైర్యానికి, శౌర్యానికి అల్లూరి నిర్వచనంలాంటివారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపి నాయకులు మొవ్వ సత్యనారాయణ, గజ్జల యోగానంద్, కొరడాల నరేష్, కళ్యాణి దుర్గప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సభను విజయవంతం చేయండి

### పిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం

మూసాపేట, మే 7, ప్రభాతవార్త : ఇంటికో ఉద్యోగం కెసిఆర్, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, యువత ఆశలతో ఓట్లతో చెలగాటమడారని పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మతం మద్యం మత్తులలో ముంచి పబ్బం గడుపుకుంటున్నారని, నిరుద్యోగ భృతి ఇస్తామని కెసిఆర్ మాట తప్పారరన్నారు. 3116 చొప్పున ఇప్పటికీ 1,68,264 ప్రతి నిరుద్యోగికి బాకీ ఉన్నారని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు, వారిపై అధారపడిన కుటుంబాలకు అందరికి బిఆర్ఎస శోకాలే మిగిల్చిందన్నారు. యువత బాగుంటే దేశం బాగుంటుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తుందని అన్నారు. యువత ఆకాంక్షలు, అమరుల ఆశయాలు నెరవేర్చేందుకు యువ సంఘర్షణ సభకు ప్రియాంక గాంధీ వస్తున్నారని అన్నారు. ఈ సభకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

## వైభవంగా భవానీ శివసాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

మైలార్‌దేవ్‌పల్లి, మే 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం భగవత్ గుడా బుద్వేల్ గ్రామంలోని శ్రీ భవానీ శివసాయి ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మైలార్ దేవ్‌పల్లి డివి జన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లోని ప్రతీ వ్యక్తి


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

భక్తి మార్గంలో నడవాలని కోరారు. దేవాలయం కమిటి ప్రతినిధులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోపాల్, దేవాలయం కమిటి అధ్యక్షులు, రమేష్, మధు, బాల్‌రామ్, రాజు, టి.చిన్నా, పాండుయాదవ్, శ్రీ కాంత్‌రెడ్డితో పాటు శ్రీ భవానీ శివ సాయి ఆంజనేయ స్వామి దేవాలయం కమిటి ప్రతి నిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నవగ్రహాల ప్రతిష్టాపన


నవగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న మహా లక్ష్మీరామన్ గౌడ్ దంపతులు

హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ లోని విఠల్‌వాడిలోగల శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ పాల్గొని ప్రత్యేంగా పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, పద్మజా, హితేష్, ఎంవి రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పర్యాటక శాఖ హిందీ సలహాదారుగా చంద్రదేవ్ కావడే


కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న చంద్రదేవ్ కావడే

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: కేంద్ర పర్యాటక శాఖ హిందీ సలహాదారుగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావడే నియామకం అయినారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడిక్కడ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకరంగా కలిశారు. ఆయన మంత్రి కిషన్‌రెడ్డిని ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి, పరీక్షల కార్యదర్శి ప్రొఫెసర్ సురేష్‌పురి, శృతికాంత్, భారతి, హాజీవల్లి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రదేవ్ కావడే మాట్లాడుతూ పర్యాటక శాఖలో హిందీ భాషాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

## యువతీ యువకులకు ఆట వస్తువులు పంపిణీ


ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్

మైలార్‌దేవ్‌పల్లి, మే 7 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గం, అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో ఆదివారం డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ అత్తాపూర్ గ్రామం, పాండు రంగా నగర్, హైదర్‌గూడ, లక్ష్మీనగర్‌తో పాటు పలు బస్తీలకు చెందిన యువతీ యువకులకు, చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆటలలో యువత తమ ప్రతిభను కనపరచాలని కోరారు. బిజెపి నాయకులు బిటుకూరి సిద్దేశ్వర్ కడెం, మల్లేష్, వెంకట్‌రెడ్డి, విజయస్వామి, గణేష్, స్టార్ చిన్నరాజుతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు


రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కమార్ కలిసిన్పటి చిత్రం

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన తారీఖ్ అన్సారీని చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్, మహ్మద్ ఇస్మాయిల్ కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన తెలియజేశారు.

## బస్టాప్ నుంచి ఓ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నం.. ఐదుగురిపై కేసు నమోదు

బేగంపేట మే 7, ప్రభాతవార్త : బస్సులో నుంచి దిగిన ఓ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఐదు మందిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట కు చెందిన విద్యార్థిని (19)ఖైరతాబాద్ లోని ఓ కాలేజీలో చదువుకుంటుంది. ప్రతి రోజు లాగానే కళాశాలకు వెళ్లిన విద్యార్థిని శనివారం సాయంత్రం గం6.30ల ప్రాంతంలో ఖైరతాబాద్ బస్టాప్‌లో బస్సుకోసం ఎదురుచూస్తూ తన స్నేహితురాలితో మాట్లాడుతుండగా గుర్తు తెలియని ఓ యువకుడు ఈ దృశ్యాన్ని వీడియో తీసాడు. అక్కడి నుంచి ఆ బాలిక 49ఏ నెంబరు బస్సు ఎక్కి బేగంపేట హెచ్‌పీఎస్ ముందు ఉన్న బస్టాప్‌లో దిగబోతుండగా ఆటోలో వచ్చిన ఐదు మంది బస్సు ముందు ఆటోను అడ్డుగా పెట్టి విద్యార్థినిని బలవంతంగా లాక్కొని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించి అప్రమత్తమైన బస్సు కండక్టర్, ఇతర ప్రయాణికులు స్థానికులు నిందితులను అడ్డుకుని డయల్ 100కు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీమా బాసిత్ అహ్మద్(50), సోఫియాతాజ్(40), హలీమా బజబర్(30), మహ్మద్ ఆలీ సోమాలి(23), మహ్మద్ ఫహాద్ ఆలీ(23)లను అదుపులోకి తీసుకున్నారు. బాధిత విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

తిరుమలగిరి, మే 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని శ్రీగణేష్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలోని సాయిబాబా హట్స్ బస్తీ వాసుల విన్నపం మేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా హట్స్‌లో పాదయాత్ర చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయిబాబా హట్ స్‌లో ప్రధానంగా మంచినీటి సమస్యతో పాటు మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని బస్తీలు శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదురొ్కంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్తీలో నెలకొన్న సమస్యలకు పరి ష్కార మార్గం చూపిస్తానని, అదే విధంగా సాయిబాబా హట్ స్‌లో ప్రజలునీటి సమస్యతో అల్లాడుతున్నారని, దానికి తన సొంత డబ్బులతో మంచినీటి సిన్‌టెక్స్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. కాలనీలో మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురౌతున్నారని తన దృష్టికి తేవడంతో పాడైన మరుగుదొడ్ల పునర్ నిర్మాణంతో పాటు మరో కొన్ని మరుగుదొడ్లను నూతన నిర్మాణాలను చేపట్టి అందుబాటులోకి తెస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్యామ్, గురుమూర్తి, రాజు, నాగరాజు, లక్ష్మి, సురేఖ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ భావజాలాన్ని యువతకు చేర్చడమే లక్ష్యం

### నమో హైదరాబాద్ ఫౌండర్ ఆజాద్ బాబు



లోగో ఆవిష్కరిస్తున్న ఆజాద్‌బాబు, పద్మావీరప్పనేని, అశోక్‌పట్నాయక్

హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉన్న యువత దగ్గరికి మోదీ భావజాలాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా నమో హైదరాబాద్ వేదికను ఏర్పాటు చేశామని ఫౌండర్ ఆజాద్ బాబు అన్నారు. ఈమేరకు ఆదివారం బంజారా హిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో బిజెపి జాతీయ మహిళా మోర్చా సభ్యురాలు డాక్టర్ పద్మా వీరప్పనేని, కన్వీనర్ అశోక్ పట్నా యక్‌లతో కలిసి నమో హైదాబాద్ లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత పాత్ర ఎక్కువగా ఉంది కాబట్టి దేశాభివృద్ధి కోసం పాలుపంచుకునేలా ప్రభుత్వ విధానాల పై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు మరిం త దగ్గరగా తీసుకెళ్లేందుక కృషి చేస్తామన్నారు.

## తలనొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

సంజీవరెడ్డి నగర్, మే 7, ప్రభాతవార్త : తలనొప్పి భరించలేక ఓ యువకుడ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామం, అనంతపురం జిల్లాకు చెందిన ఎన్.శివప్రసాద్ రెడ్డి (22) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. నెల రోజుల క్రితం సంజయ్ గాంధీ, ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉంటున్న వారి బాబాయ్ ఇంటికి వచ్చారు. గత రెండు సంవత్సరాల నుండి బ్రెయిన్‌లో ప్రాబ్లెమ్ వలన తలనొప్పితో బాధపడుతూ ఉండగా ఒకసారి ఆపరేషన్ కూడా చేయించారు. ప్రస్తుతం మందులు వాడుతున్నారు. సుమారు 5 రోజల క్రితం వారి బాబాయ్, పిన్ని బంధువుల వివాహం నిమిత్తం అనంతపురం వెళ్లగా ఒంటరిగా ఉంటున్నాడు. కాగా శనివారం అర్ధరాత్రి తీవ్రంగా తలనొప్పి రావడంతో భరించలేక సూసైడ్ నోట్ రాసి, ఇంట్లో గడియ పెట్టుకొని ఫ్యాన్‌కి ఉరేసుకుని మరణించినట్లు పోలీసులు తెలిపారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కొంతం దీపిక


బండిమెట్టులో నర్సింహ్మా స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బండి మెట్టులో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి జయంతి ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేష్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాల పేరిట నకిలీ కాల్‌సెంటర్లతో మోసాలు

హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త : ఉద్యోగ అవకాశాల పేరిట నకిలీ కాల్‌సెంటర్‌తో మోసాలకు పాల్పడిన చక్రధర్‌గౌడ్ లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. బయటకు సామాజిక సేవకుడిగా కనిపిస్తూ అడ్డదారిలో రూ.కోట్లు కూడబెట్టినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. సిద్దిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్‌ను ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడిన కేసులో నగర టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరిన్ని వివరాలు రాబట్టేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు. రెండు రోజులుగా నిందితుడి నుంచి కీలక వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. సిద్ధిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్ నగరంలో ఓ బ్యాంకులో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశాడు. అనంతరం రాజకీయంగా పేరు పదవులు సంపాదించేందుకు కావాల్సిన డబ్బు కోసం మోసాలను ఎంచుకున్నాడు. 2018లో నకిలీ కాల్‌సెంటర్ ఏర్పాటు చేశాడు. సొంత రాష్ట్రంలో మోసాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేస్తారనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల యువతను లక్ష్యంగా చేసుకున్నాడు. ప్రముఖ జాబ్ పోర్టల్ నుంచి 10వేల మంది నిరుద్యోగుల వివరాలను రూ.30వేలకు కొనుగోలు చేశాడు. నాలుగేళ్లలో ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులకు చెందిన వేలాది మంది యువతీయువకుల వివరాలు సేకరించారు. 45రోజులు వరసగా కాల్‌సెంటర్ ద్వారా రూ.50లక్షలు సంపాదించటమే ఇతడి లక్ష్యం. ఇప్పటివరకూ 11 సార్లు ఇదే తరహాలో మోసం చేశాడని, 40వేల మంది నుంచి రూ.50 కోట్లు కాజేసినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందుకు పలు సిమ్‌కార్డులు, 20కు పైగా బ్యాంకు ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహించాడు. ఈ వ్యవహారంలో 10 పెట్రోల్ బంకుల సహకారం తీసుకున్నట్లు గుర్తించారు. ఈ బంకుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా డేటాను విక్రయించిన వెబ్ పోర్టల్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. కొట్టేసిన సొమ్ముతో సిద్ధిపేటలో కుటుంబసభ్యుల పేరిట 10 ఎకరాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. బాచుపల్లిలో 5 ప్లాట్లతో పాటు 5 ఖరీదైన కార్లు కొన్నట్లు తెలుస్తోంది. పెద్దమొత్తంలో డబ్బు రాగానే విలాసవంతమైన జీవితం, కాన్వాయ్.. అనుచరులతో హల్‌చల్ చేసేవాడు. రైతులకు సాయం చేసేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసి మోసాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినట్లు ఆధారాలు సేకరించారు. పోలీసులు అరెస్ట్ చేస్తారనే సమాచారంతో కీలక ఆధారాలను మాయం చేసినట్లు తెలుస్తోంది.

# ఊపిరాడడం లేదు..!

### నిబంధనలకు నీళ్లొదిలిన పరిశ్రమలు
### కాలుష్యంతోనే సహజీవనం చేస్తున్న ప్రజలు




హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త : నిబంధనలు పాటించని పరిశ్రమల నుంచి వస్తున్న ఘాటైన వాసనలతో పరిసర ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్‌లోని పారిశ్రామిక ప్రాంతాల్లో 17 అత్యంత కాలుష్యకారక కేటగిరీలకు చెందిన పరిశ్రమలున్నాయి. ముఖ్యంగా జీడిమెట్ల, బాలానగర్ పరిశ్రమల ప్రభావం పరిసర ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. వీటి రసాయన వ్యర్థాలతో సహజనీటి వసతులు అత్యంత కాలుష్యంగా మారుతున్నాయి. భూగర్భ జలాల్లోని నీరు సైతం రంగు మారుతోంది. ఇది అత్యంత ప్రమాదకరమని ఇప్పటికి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మరోవైపు వాయు కాలుష్యం కూడా పెరుగుతుండటంతో గాలి నాణ్యత తగ్గుతోంది. హైదరాబాద్ మొత్తంలో ఎక్కువ వాయు కాలుష్యం కలిగిన ప్రాంతాలుగా బాలానగర్, జీడిమెట్ల ఉన్నాయి. బాలానగర్‌లో గరిష్ట ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 169గా ఉండగా, జీడిమెట్లలో 148గా ఉంది. ఏక్యూఐ 100 దాటితే శ్వాసకోశ వ్యాధులు, అస్తమా లాంటి సమస్యలూ పెరుగుతాయి. ప్రభుత్వం ఈ పరిశ్రమల పట్ల ఇలాగే వ్యవహరిస్తే కాలుష్యం మరింతగా పెరిగే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పారిశ్రామిక ప్రాంతమైన జీడిమెట్లలో జల, వాయు కాలుష్యం పెరుగుతోంది. ఇక్కడి కాలుష్య కారక పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించాలి. వివిధ ప్రభుత్వ సంస్థల అధ్యయన నివేదిక సారాంశమిది. సమస్య తీవ్రత దృష్ట్యా స్పందించిన ప్రభుత్వం వెయ్యికి పైగా ఉన్న అత్యంత కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపలికి తరలిస్తామని జనవరి 2017లో ప్రకటించింది. నాలుగున్నరేళ్ళు దాటుతున్నా ఎక్కడవేసిన గొంగలి అక్కడే ఉంది. మరోవైపు కాలుష్యం మాత్రం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. పరిశ్రమలను రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ నాలుగు విభాగాల్లో వర్గీకరిస్తారు. ఇందులో రెడ్ కేటగిరీ పరిశ్రమలు అత్యంత కాలుష్యకారకం కాగా తర్వాతి స్థానాల్లో ఆరెంజ్ కేటగిరీ ఉంది. ఈ రెండు విభాగాల్లో పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేముందు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ పరిశ్రమల ద్వారా వెలువడే జల కాలుష్యం ప్రభావం భూగర్భ జలాలపైనా ఉంటుంది. ఇలాంటి పరిశ్రమల్లో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్ఎల్‌డీ) లాంటి వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్న నిబంధనలున్నాయి. గతంలోనే ఏర్పాటైన ఇలాంటి పరిశ్రమలు సైతం నిర్దిష్ట కాలపరిమితిలోపు జెడ్ఎల్‌డీ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే జీడిమెట్ల, బాలానగర్, ఎద్దుమైలారం, బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిధిలోని అత్యంత కాలుష్య కారక పరిశ్రమలు 1545 ఉన్నాయని గతంలో కాలుష్య నియంత్రణ మండలి గుర్తించింది. ఇందులో 385 పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెలుపల ఉండగా, 1160 నగరంలోనే ఉన్నాయి. వీటిని ఓఆర్ఆర్ వెలుపలికి తరలిస్తామని జనవరి 2017లోనే ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి కాలుష్య స్థాయి పెరుగుతూనే ఉంటుండగా... తరలింపు ప్రక్రియ మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 1160 పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించడంతో పాటు అక్కడ కాలుష్యం వెదజల్లకుండా జెడ్ఎల్‌డీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పరిశ్రమల మంత్రి కెటిఆర్ నాలుగున్నరేళ్ళలో అనేకసార్లు ప్రకటించారు. వీటి తరలింపునకు మెదక్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని 19 ప్రాంతాల్లో 3104 ఎకరాలను కూడా గుర్తించారు. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాలుష్య కారక పరిశ్రమల్లో ఎక్కువశాతం ఫార్మా రంగానికి చెందినవే ఉన్నాయి. వీటిని హైదరాబాద్ ఫార్మాసిటీలోకి పంపుతామని ప్రభుత్వం పేర్కొంటున్నా కంపెనీలు మాత్రం ఆసక్తి చూపించడం లేదు. ప్లాంట్‌లోని యంత్రాలను మరోచోటికి మార్చడం ఏమాత్రం వీలుకెఆదని, కొత్త చోటికి మార్చితే యంత్రాలన్నీ కొత్తగా తీసుకోవాల్సి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త ప్లాంట్ పెట్టలేమని ఫార్మా కంపెనీలు స్పష్టం చేస్తున్నారు.

జెడ్ఎల్‌డీ వ్యవస్థ ఏర్పాటుచేయని పరిశ్రమలను తరలించాల్సి ఉంటుందని 2017 నుంచే ప్రభుత్వం పేర్కొంటుంది. కొన్ని పరిశ్రమలు అప్పటికే అనుమతులు తీసుకొని ఉండటం, కొన్ని కంపెనీలు గడువు కోవడంతో ఈ వ్యవహారం జాప్యమవుతోంది. 1160లో కాలుష్యం ఎక్కువగా విడుదల చేసే ఫార్మా పరిశ్రమలతో పాటు పొగాకు ఉత్పత్తులు, రసాయనాలు, రబ్బర్, ప్లాస్టిక్, మెటల్ ఫ్యాబ్రికేషన్, లెదర్ లాంటి పరిశ్రమలున్నాయి. నాలుగున్నరేళ్ళ క్రితమే వీటికి ప్రభుత్వం గడువు విధించింది. అది పూర్తయి రెండేళ్ళు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు. కనీసం ఉన్నచోట అయినా జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్ఎల్‌డీ) వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు కూడా పరిశ్రమలు సిద్ధంగా లేవు. అయినప్పటికీ అటు ప్రభుత్వం, ఇటు కాలుష్య నియంత్రణ మండలి నుంచి ఎలాంటి చర్యలు లేవు.

## నాయిని ఆశయ సాధనకై యువత పాటుపడాలి

### నాయిని నరసింహారెడ్డి మెమోరియల్ క్రికెట్‌లీగ్-2 లో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


క్రికెట్ లీగ్ లో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

ధర్నాచౌక్, మే 7, ప్రభాతవార్త: పేదల పక్షపాతి, కార్మిక నేత నాయిని నరసింహారెడ్డి ఆశయాల సాధనకై యువత పాటుపడాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రికెట్ లీగ్-2 పోటీలకు హాజరై బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, నాంపల్లి కోర్టు జడ్జి సౌజన్య, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఎం.ఎన్.శ్రీనివాసరావులు నాయిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. నాయిని నరసింహారెడ్డి రాజకీయాలకు అతీతంగా పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. నాయిని నరసింహారెడ్డి జయంతిని పురస్కరించుకుని యువతను ప్రోత్సహిస్తూ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించటం అభినందనీయమన కొనియాడారు. నిర్వాహకులు వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండవ రోజు సాయంత్రం కొనసాగిని మ్యాచ్‌లలో 41 టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈనెల 12 నాయిని నరసింహారెడ్డి జయంతి రోజున జరుగుతుందని, గెలుపొందిన విజేతకు లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతిగా 50 వేల రూపాయల నగదు బహుమతి అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కల్యాగోపి, బల్లేకారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్


అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాసగౌడ్

ధర్నాచౌక్, మే 7, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని మంత్రి శ్రీనివాసగౌడ్ కొనియాడారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల కోసం ఎనలేని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ ఇల్లు మంజూరు


మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మెమెంటోఅందచేస్తున్న బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, మే7 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్ మంజూర్ చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌లు సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్, జీవన్ సింగ్‌లు మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల బొజ్జగుట్టలోని డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణ సమస్యను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి మెమెంటోను అందచేశారు. ఈకార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాయావతి బహిరంగ సభకు తరలి వెళ్లిన బీఎస్పీ నేతలు

ధర్నాచౌక్, మే 7, ప్రభాతవార్త: ఆదివారం సరూర్‌నగర్‌లో బీఎస్పీ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మయావతి బహిరంగ సభకు ముషీరాబాద్ నుండి బీఎస్పీ నేతలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జిల్లా వ్యాప్తంగా కలసి నిర్వహించిన బైక్‌ర్యాలీ లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నుండి ప్రారంభమై సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకుంది. ఈ ర్యాలీలో సికింద్రాబాద్ ఇన్‌చార్జి పోచగారి నరేందర్, మైనార్టీ నేతలు అబ్రార్ హుస్సేన్, మహ్మద్ షఫీ, ఇతర నేతలు పిల్లా బాలరాజు, విశ్వచారి, నందకుమార్, సత్యనారాయణ, శాంసన్, దినకర్, దొరపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఎన్నికల ప్రచారం

గోషామహల్, మే 7 ప్రభాతవార్త: కర్ణాటకలో మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలని బిజెపి అధిష్టానం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుంది. కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి గడువు ఉండగా గోషామహల్ నియోజకవర్గం బహిష్కృత బిజెపి ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఆదివారం కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్ని ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కర్ణాటకలోని సెడం నియో జకవర్గం బిజెపి అభ్యర్థి రాజ్‌కుమార్‌పాటిల్ గెలుపు కోసం రాజాసింగ్ ఎన్నికల ప్రచారం చేశారు. అక్కడ ఎన్నికలప్రచారంలో మాట్లాడుతూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. దేశ శ్రేయస్సు కొరకు పాటు పడుతున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు.


కర్ణాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రాజాసింగ్



కళ్యాణోత్సవ జరుపుతున్న దృశ్యం

## వీరభద్రాలయంలో ఘనంగా కళ్యాణోత్సం

**టేక్మాల్, మే 7 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చన అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య కళ్యాణ వేదికపై భద్రకాళీ, వీరభద్రుల కళ్యాణం కమనీయంగా జరిగింది. లోక కల్యాణార్థం కోసం తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఏడుపాయల దేవస్థాన కమిటీ చైర్మెన్ బాలగౌడ్ స్వప్న దంపతులు అమ్మవారి, స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్ పాటిల్ స్వాగతం తెలిపారు. కళ్యాణోత్సవానికి 11 మంది దంపతులు, వివాహోత్సవ కార్యక్రమానికి పెళ్లి పెద్దలుగా మారారు. చుట్టుపక్కల గ్రామస్థులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదలు స్వీకరించారు. సాయంత్రం గ్రామంలో నిర్వహించిన విగ్రహాల ఊరేగింపులో స్వాములు చేసిన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

### వీరభద్రుడిని దర్శించుకున్న మాజీ మంత్రి దామోదర్

ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి దామెదర్ రాజనర్సింహా, కూతురు త్రిషలు బొడ్మట్‌పల్లి గ్రామంలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రున్ని ఆయన దర్శించుకున్నారు. జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ వీరభద్రున్ని వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్ పాటిల్ వారికి శాలువలు కప్పి సన్మానించారు.

## పోలీస్ ఠాణా భవన నిర్మాణానికి స్థల పరిశీలన



ఠాణా నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా పోలీసు ఠాణాను ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొల్లూర్ పోలీసు ఠాణా భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఠాణాను తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్ లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నూతన భవనం మంజూరయ్యే వరకు ఉస్మాన్‌సాగర్‌లో తాత్కాలికంగా ఠాణా పనులు కొన సాగుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాములు, సిఐ సంజయ్, కౌన్సిలర్లు బాలాజీ, లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

## భరోసా సభకు తరలిన బిఎస్‌పి నాయకులు



తెలంగాణ భరోసా సభకు తరలుతున్న బిఎస్‌పి నాయకులు

**చౌటకూరు, మే 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బిఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ భరోసా సభకు బహుజన ఆ పార్టీ మండల అధ్యక్షులు పల్లె కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. భరోసా సభకు బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయవతి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పల్లె కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అం దోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముప్పారం పిలుపుమేరకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో సభకు తరలినట్లు వివరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి మండల కోశాధికారి గౌని కరుణాకర్,, భైరు రాజు, శివశంకర్, అశోక్, రాము ఉన్నారు.

## 13 నుంచి దత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అవిదూతగిరిమహారాజ్

**ఝరాసంగం, మే 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీదత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఈ నెల 13వ తేదీనుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 108 వైగార్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం బర్దీపూర్ ఆశ్రమంలో ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అవదూతగిరి మహారాజ్ మాట్లాడుతూ 13న ప్రారంభమయ్యే ఉత్సవాలు 15వ తారీఖు వరకు కొనసాగుతాయని, 15న ఉదయం 8 గంటలకు శ్రీ దత్తయజ్ఞం, 10 గంటలకు కలసంకష్ట హోమం, 11.30 గంటలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, శిఖర స్థాపన, నవగ్రహ స్థాపన, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కర్ణాటకలోని ఘణగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు విజయ్ భీమ్ భట్ట, చింతమణి భట్టాల ఆధ్వర్యంలో ఉత్సవాలు, పూజా కార్యక్రమలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సిద్దేశ్వర స్వామి, రంజోల్ రాజయోగి ఆశ్రమ పీఠాధిపతి రాచయ్యస్వామి, రంజోల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న జాతర-పూజలు చేసిన ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ తండాలో ఆదివారం నిర్వహించిన మల్లన్నస్వామి జాతర ఉత్సవాల్లో పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ బాధ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమటీ చైర్మన్ విజయ్‌కుమార్, కో-ఆప్షన్‌సభ్యులు నరసింహ, తండావాసులు, బిఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.



మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం



పూజలు అందుకుంటున్న ఏడుపాయల దుర్గా భవాని మాత, దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

# భక్తులతో సందడిగా మారిన ఏడుపాయల

**పాపన్నపేట, మే 7, ప్రభాతవార్త:** ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాలను చెందిన భక్తులు కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మ వారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించారు.అమ్మవారికి భోనాలు, ఒడిబియ్యం నింపడం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాము శర్మ, రాజశేఖర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తూ నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పాలక మండలి అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయకుమార్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# కొనసాగుతున్న మల్లన్న జాతర ఉత్సవాలు

**అల్లాదుర్గం, మే 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో మల్లన్న జాతర ఉత్సవాలు రెండు రోజులుగా ఘనంగా సాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బోనాల ఊరేగింపు, రెండవ రోజు బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఆదివారం జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్థానిక ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయంలో బోనాలు ఊరేగింపు, డప్పు చప్పుళ్ళు, శివసత్తుల నృత్యాలతో ఈ ప్రాంతమంతా మారుమ్రోగింది. మల్లికార్జున స్వామి గోవిందా.. గోవిందా అంటూ ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మల్లికార్జున స్వామికి నిత్యం వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొని తిలకిస్తున్నారు. ప్రతి ఏట జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. గడిపెద్దపూర్‌లో రెండవ కొమురవెల్లిగా ప్రసిద్ది చెందిన మల్లికార్జునస్వామి దేవాలయం 400 సంవత్సరాల క్రితం నుండి ఘనంగా పూజలు అందుకుంటూ పురాతనమైంది కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహిమగల దేవునిగా భావిస్తూ నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిసంవత్సరం ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుతున్నారు. మల్లికార్జున స్వామి వేడుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంతో తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గడిపెద్దాపూర్‌లో జాతర ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఇంట్లో బంధువులు, కుటుంబ సభ్యులతో కిటకిటలాడుతున్నాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా అల్లాదుర్గం పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.

## బ్రహ్మోత్సవాల్లో రాజు పూజలు

**సదాశివపేట, మే 7, ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపూర్ గ్రామం లో శ్రీవెంకటాచల దివ్యక్షేత్రంలో నిత్యపూజలందుకుంటున్న శ్రీగోదా సమేత పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజుకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయానికి రాజు విరాళం అందించినందుకు ఆలయ కమిటి బాధ్యులు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**న్యాల్‌కల్/జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:** న్యాల్‌కల్ మండలంలోని డప్పూర్, రత్నాపూర్ గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో టిపిసిసి నేత వై నరోత్తం పాల్గొన్నారు. డప్పూర్ గ్రామానికి చెందిన ఏ ఎల్లారెడ్డి తనయుడి, రత్నాపూర్ గ్రామానికి చెందిన పండరి గౌడ్ తనయుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన బి సవర్ణ పాటిల్ కుమారుడి వివాహం నల్లపల్లి చౌరస్తాలోని యస్‌యస్ పాటిల్ ఫంక్షన్ హాల్‌లో, మొగుడంపల్లి మండలం గొడిగార్‌పల్లి గ్రామంలో కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన కె మల్లేశం కుమారుడి పెళ్ళిలకు నరోత్తం హాజరై కొత్త పెళ్లిపిల్లలకు ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మండల మాజీ ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు శాంత్ కుమార్‌పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు రవి కుమార్, నందప్పపాటిల్, మహ్మద్ యుసూఫ్, జైరాజ్,రాజు నాయక్, మహ్మద్ షరఫ్, అశోక్, చెంగల్ జైపాల్, మల్లన్న, నబి పటేల్, అప్పారావు, శంకరప్ప, షాహిద్, శివ, జార్జ్, అహ్మద్, రాజ్‌కుమార్,ఈరన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 7 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి శ్రీనివాస్ మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుడు, సేవారత్న అవార్డు గ్రహీత మ్యాకల కనకయ్యముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, శ్రీగిరిపల్లి మల్లేశ్, మహేష్, మల్లేశ్, నాగరాజు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, మే 7, ప్రభాతవార్త :** మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన భదనపురం అనూష ఇటీవల ప్రమాదవశాత్తు గోడకూలి మీద పడడంతో మృతి చెందరని విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు.మరణించిన అనూష కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు సతీష్, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, రాకేష్, సంతోష్, సాయి, అనిల్, రాహుల్,సాయికృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చాట్లపల్లిలో ఘనంగా పెద్ద పండుగ

**జగదేవ్‌పూర్, మే 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆదివారం గొల్లకురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బీర్ల వారు వివిధ రకాల వేషధారణలో డోలు నృత్యాలతో గంగ తెప్పకు బయల్దేరగా ఈ సన్నివేశాన్ని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తిలకించారు. తదనంతరం లింగాలను బయటకు తీశారు. ఈ సందర్భంగా కురుమ పెద్దలు పలువురు మాట్లాడుతూ పెద్ద పండుగ అనేది గొల్లకురుమలకు గొప్పపండుగ అని, ఈ ఉత్సవాలు వారంరోజులు కొనసాగుతాయన్నారు.



గంగతెప్పకు ఊరేగింపుగా వెళ్తున్న గొల్లకురుమలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## ముగిసిన క్రీడలు... విజేతలకు బహుమతుల ప్రదానం

**కొహెడ, మే 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరుకోలు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో వరుకోలు, శనిగరం జట్లు తలపడగా శనిగరం జట్టు విజయం సాధించింది. రెండో స్థానంలో వరుకోలు జట్టు నిలిచింది. విజేతలకు కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్, కళాశాల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతికి సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములుగౌడ్ రూ.10 వేలు, రెండో బహుమతికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంధి శ్రీనివాస్‌రెడ్డి రూ.5 వేలు నగదు అందించగా డాక్టర్ పెర్యాల రవీందర్‌రావు, కళాశాల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. టోర్నమెంటులు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సంధి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.రబ్బాని, రాజు, బత్తిని తిరుపతి, ముంజ స్వామి, మాణిక్యరెడ్డి, పిఆర్ఆర్ ఫౌ ండేషన్ సభ్యులు అవుల మల్లేష్ యాదవ్, సంకీర్త్‌రెడ్డి, క్రీడల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా శ్రీనివాస్



నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొహెడ, మే 7, ప్రభాతవార్త :** కొహెడ గ్రామానికి చెందిన గుగ్గిల్ల శ్రీనివాస్‌ను బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా నియమిస్తూ నియామకం పత్రాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మారుపాక వివేక్, మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ జగన్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు రామంచ రాంచంద్రారెడ్డి, పార్టీ శ్రేణులు పెండ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతులకు పట్టాపుస్తకాల పంపిణీ హర్షణీయం

**రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో భూమి పట్టాల కోసం 40 సంవత్సరాలూ ఎదురు చూస్తున్న దళిత రైతులకు న్యాయం చేసిన ఘనత పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి దక్కుతుందని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు మాసనూరి చంద్రశేఖర్ అన్నారు. వెలిమెల గ్రామానికి చెందిన దళిత రైతులకు ఎమ్మెల్యే పట్టాపాసుపుస్తకాలు పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. తమకు భూమి పట్టాలందించిన ఎమ్మెల్యేకు బాధిత రైతులతోపాటు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి దళితుల అన్న వేళలా అండదండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న మేదపల్లి

### మేదపల్లి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

**ఝరాసంగం, మే 7, ప్రభాతవార్త:**

నాలుగేళ్ల పదవికాలంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మేదపల్లి గ్రామ సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ప్రజలు తనకు అవకాశం కల్పించాక గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న నీటి ఎద్దడిని పంచాయతీ నిధులు రూ. 3 లక్షలు, సొంత నిధులు రూ. 3 లక్షలతో 7 బోర్లు తవ్వించి నీటి ఎద్దడిని తీర్చినట్లు, అపరిశుభ్రంగా ఉన్న రోడ్ల పక్కనే ఉన్న పెంటకుప్పలను తొలగించడం జరిగిందన్నారు. బురదమయంగాఉన్న రోడ్లపై 8 లక్షలతో గట్టి మొరం, కంకర చిప్స్‌తో సరిచేయడం జరిగిందన్నారు. 6లక్షల పంచాయతీ నిధులతో 100 వాట్స్ ఎల్ఈడి లైట్లు అమర్చడం జరిగిందన్నారు. 15లక్షల పంచాయతీ నిధులతో ట్రాక్టర్, ట్యాంకర్ ట్రాలీ కొనుగోలు చేశామని వివరించారు. ఎస్‌సి కాలనీలో 2లక్షల 50 వేల రూపాయలతో ఎహెచ్ ఆర్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ అమర్చి తాగునీటి సమస్యలను పరిష్కరించామన్నారు. 12 లక్షల ఉపాధి హామి నిధులతో వైకుంఠదామం, 2 లక్షల రూపాలయతో డంపింగ్ యార్డు, 50వేల క్రీడా ప్రాంగణం, 15 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ఎస్‌సి, బిసి కాలనీల్లో సీసీ రోడ్లు, 15 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో ఎస్‌సి, బిసి కాలనీల్లో సిసి రోడ్లు నిర్మించామన్నారు. అసంపూర్తిగాఉన్న ఎస్‌సి కమ్యూనిటి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నామన్నారు. 5లక్షల ఎంపి నిధులతో గ్రామంలోని మల్లన్న ఆలయ పరిసరాల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 5లక్షల రూపాయలతో ప్రధాన కూడళ్ల వద్ద కల్వర్టులు నిర్మించడం, 30 వేల రూపాయల ఉపాధి నిధులతో పశువుల తొట్టి, 6లక్షల పెండింగ్ విద్యుత్ బిల్లులను చెల్లించామన్నారు. గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి స్వంతంగా 1111 రూపాయలు, మిఠాయిలు అందిస్తున్నామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో బండలు అమ ర్చడం, తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లు, ప్రహరి గోడ నిర్మించామన్నారు. రోడ్లకు ఇరువైపుల వేల సంఖ్యలో మొక్కలు నాటించామన్నారు. ఝరాసంగం నుంచి దిగ్వాల్‌కు వెళ్లే ప్రధాన రహదారి, మిషన్ భగీరథ నీరు సరఫరా కాకుంటే ప్రత్యామ్నాయంగా మంచి నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకునేందుకు యత్నిస్తున్నామన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పంచాయితీ నుంచి 15లక్షల రూపాయల వరకు బిల్లులు రావాల్సి ఉందని పేర్కొన్నారు.

## 9న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**పుల్కల్, మే 7, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తారీఖున మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10 గంటలకు బస్వాపూర్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజయకుమార్ సూచించారు.

## మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం



నీలం మధును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**అల్లాదుర్గం, మే 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో బీఆర్ఎస్ నేత నీలం మధుముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి రూ. 50 వేల విరాళం అందజేసి, పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బచ్చు రమేష్, నాయకులు దిమ్మయ్యగారి సుధాకర్ గుప్త, ప్రసాద్, సత్యనారాయణగౌడ్, ఎర్రారం సర్పంచి ప్రవీణ్‌రెడ్డి, చెన్న కృష్ణాగౌడ్, సాయిలుగౌడ్, విఠల్ యాదవ్, బీరయ్య యాదవ్, బాలప్ప, సురేష్ ముదిరాజ్, వెంకటేశం, సందీప్, కృష్ణాగౌడ్, రాజుగౌడ్, మోహన్, యాదగిరి, సతీష్, స్థానియ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం



విద్యార్థిని నితిన్యను సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

**మెదక్ అర్బన్, మే 8 ప్రభాతవార్త:** మెదక్ పట్టణానికి చెందిన నామ కృష్ణ, కీర్తి దంపతుల కుమార్తె నితిన్య ఇటీవల జరిగిన ఆసియా దేశాల కరాటే ప్రపంచ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆదివారం బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ విద్యార్థిని నితిన్యను శాలువాతో సత్కరించారు. భావిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కరాటే డైరెక్టర్, మాస్టర్ నగేష్, మల్లూరి దినకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, సతీష్, సందీప్, రమాకాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

## 8న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### -పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేశంగౌడ్

**కొల్చారం, మే 8 ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో ఈ నెల 8వ తేదీన సోమవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేశంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏకే. గంగాధర్, మెదక్ పార్ల మెంట్ అధ్యక్షులు ఇల్లెందు రాజేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాసాని వీరేశం, కొల్చారం మండలం పార్టీ అధ్యక్షులు రామస్వామిగౌడ్, కౌడిపల్లి మండల అధ్యక్షులు సంజీవులు, సంతోష్ కుమార్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

## ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మే 8 ప్రభాతవార్త:** ముగ్గురు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ఆదివారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాశం నాగమణి, రాజు దంపతుల కుమార్తె హేమలత, వెంకటాపూర్ గ్రామానికి చెందిన కన్నెబోయిన లక్ష్మీ, యాదగిరి దంపతుల కుమార్తె శ్రీలత, కొంగోడ్ గ్రామానికి చెందిన చాకలి లోఙ్మ, శేఖులు కుమార్తె నవనీతల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు అన్యాయం

## నీరా పాలసీని సొసైటీలకు అప్పగించాలి

### నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, మే 7 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 9 సంవత్సరాల కెసిఆర్ పాలనలో గౌడ కులస్తులకు ఎలాంటి లబ్ధి పొందలేదన్నారు. ఎన్నికలు వస్తున్నందున ఇప్పుడు గౌడకులస్తులు గుర్తుకు వస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక కీలు బొమ్మను చైర్మన్ చేయగా ఇప్పటివరకు కార్పొరేషన్ ద్వారా ఏమి చేయలేదన్నారు.ఈ మేరకు ఇప్పటికైనా గౌడ సోదరులకు గీతబంధు ఇవ్వాలని, నీరా పాలసీని సొసైటీలకు అప్పగించాలని, గౌడ కార్పొరేషన్‌లో 20 కోట్లను కేటాయించాలని, మధ్యం షాపులను 50 శాతం గౌడ కులస్తులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తో పాటు జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు చిన్నరమేశ్‌గౌడ్, శివ్వంపేట బిజెపి మండల అధ్యక్షులు నల్లరవిగౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, హత్నూర ఓబిసి మోర్చా చంద్రాగౌడ్, మండల ప్రదాన కార్యమదర్శి నాగేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన బైక్-యువకుడి మృతి

**పుల్కల్, మే 7, ప్రభాతవార్త:** ఆదివారం సరదాగా గడిపేందుకు వెళుతున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో తిరగిరాని లోకాలకు చేరిన పోయిన సంఘటన ఆదివారం తెల్లవారు జాము మండలంలోని శివపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. పుల్కల్ ఎస్ఐ కథనం ప్రకారం... హైద్రాబాద్‌లోని షేఖ్‌పేట్‌కు చెందిన విద్యార్థి లంసాని వీరన్ మానస్ (22) తన మిత్రులైన లింగంపల్లికి చెందిన అంతిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, హైద్రాబాద్‌కు చెందిన సాగి మహేష్‌వర్మ, గచ్చిబౌలికి చెందిన పుఎంటపాటి ఆనంద్‌లతో కలిసి ఎవరి బైక్‌లపై వారు సింగూరు ప్రాజెక్టును తిలకించేందుకు ఆదివారం తెల్లవారు 5.30 గంటలకు బయలుదేరారు. శివంపేట గ్రామ శివారులో ఎన్‌హెచ్ 161పై గల టర్నింగ్ వద్ద వీరన్ మానస్ తోలుతున్న బైక్ (ఎపి 39 ఎస్ఈ 6363)అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. వీరన్ మానస్ హెల్మెట్ ధరించినప్పటికి ప్రమాదంతో హెల్మెట్ తల నుంచి వేరుగా పడిపోవడంతో వీరన్ మానస్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. ఆరమృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## కూలీపై దాడి

**రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం కూలి పని చేసి కూలీ అడిగిన పాపానికి దాడిచేసి గాయపర్చిన సంఘటన రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలోని బండలగూడలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బండలగూడలో నివాసం ఉంటున్న రషీద్ నేతాజీనగర్‌లో ఉండే గోపాల్ ఇంట్లో కూలీ పనిచేశాడన్నారు. కూలి చేసిన పనులకు డబ్బులు తీసుకునేందుకు రషీద్ మిత్రుడు రాజును తీసుకుని శనివారం రాత్రి గోపాల్ ఇంటికి వెళ్లాడన్నారు. గోపాల్ ఇంట్లో లేకపోవడంతో రషీద్ మిత్రుడు రాజుతో ఇంటి బయట నిల్చుండిపోయారు. ఆ సమయంలో గోపాల్ ఇంటికి చేరుకోగా ఇక్కడ మీకేంపని అంటూ కుటుంబ సభ్యులతో కలిసి రషీద్, రాజులపై దాడి చేశారన్నారు. క్షతగాత్రులైన రషీద్, రాజుల ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!

**రాయ్‌పూర్,మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఎఎస్ అధికారి అనిల్ తుతేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌ఘర్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ధేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కకురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులు లిక్కర్ బిజినెస్‌మాన్ అన్వర్ దేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన్ను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌ఘర్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసుల నమోదుచేసింది. అనిల్ టుతేజా మరికొందరు అధికారులపై ఈ చర్యలు చేపట్టింది ఛత్తీస్‌ఘర్‌లో ఒకక్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖలు ప్రత్యేకించి ఎక్స్‌యిజ్‌శాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుతేజా వ్యవహారాలను నిర్వహించేవారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్‌కు




ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుతేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలున్నాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది.

రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి ఆఫ్‌ది రికార్డ్ అకౌంటెండ్ కంట్రీ లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో డిస్టిల్లర్లను నిర్వహిం చేందుకు అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు. ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌కోరిక మేరకే అరుణ్‌పతి త్రిపాటిని సిఎస్ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. సిఎస్ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమిషన్‌ను పెంచడానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎన్‌డిపి మద్యం అమ్మకానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికిబాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాటికి అన్వర్ సీనియర్ ఐఎఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిలర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిలర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండిం గ్‌రేట్లను దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమీషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగం అన్వర్‌కు ఇచ్చారు. ఆతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీతో పంచుకున్నాడు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలే జరిగినట్లు ఇడి విచారణలో తేలింది. డిస్టిలర్లు, స్థానిక ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని తీసు కున్నాడు. తనకు మరియు టుతేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత ఆతను రాష్ట్రం లోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరి గిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటికి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగ్రవాల్‌ను ఏర్పాటు చేసాడని ఇడి వెల్లడిం చింది. తాను దుబాయ్‌లో ఉన్నానని, అక్రమంగా సం పాదించిన సొమ్ములన్నీ పెట్టుబడులు పెట్టామని చెప్పారు. తన క్లయింట్‌చర్య కేవలం రాజకీయ ప్రేరేపితమని అన్వర్‌తరఫు న్యాయవాది రాహుల్ త్యాగి శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏడాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పేరేడ్‌కు పూర్తిగా మహిళలతోనే పేరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోంది. ఇందుకు సంబంధించి కంటింజెట్లు, మార్చింగ్, బాండ్లు, శకటాలు ప్రదర్శనలు అన్నింటినీ కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పేరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విబాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు.

ఇప్పటినుంచే అం దుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పేరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చినెలలోనే అన్నిశాఖలకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపిం చారు. 2024 రిపబ్లిక్‌డే కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయించామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలను వివరించారు. ఆర్మీ అధికారులు తమకు ఈలేఖ అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. రిపబ్లిక్‌పేరేడ్ అంటేనే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. అదేరోజు దేశ స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగదళాలు, పారామిలిటరీ యూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటి కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటిం జెంట్‌ను త్రివిధ దళాల్లో రూపొందించి కవాతు చేయించారు.

2019లో కెప్టెన్ శిఖా సురభి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏడాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్‌ను పర్య వేక్షిస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలట్‌గా పెరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీడార్ లింగ్డో కూడా మాక్రెనూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్

**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాన్ను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు.మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.





**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘీభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఒవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్-చీఫ్ ప్రిగోఝిన్

**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం



అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసినమోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గేయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.





## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్ల ప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా, 54మంది మరణించారు.

**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు.' మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైటీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ



హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా,80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది.అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది.అందులో 40,46,159మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఒపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్

**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు.వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవా దాన్ని దౌత్యసం బంధా ల్లో



ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాం గమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తా వించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.



రామానుజుల విగ్రహానికి సంప్రోక్షణ చేస్తున్న రామానుజం, రాజేందర్, సతీష్ తదితరులు

## రామానుజుల శోభయాత్రను అడ్డుకోవడం అన్యాయం

### అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తిరుచానూరులో రామానుజుల వారి శోభ యాత్రను టిటిడి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయమని అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు టి.రామానుజం అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న భగవత్ రామానుజ జయంత్యుత్స వాల్లో భాగంగా 80 కిలోల రామానుజ ఉత్స వవిగ్రహాన్ని తిరుపతి తిరుచానూరు మాడ వీధుల్లో శోభ యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ క్రమంలో అధికారులు యాత్రను అడ్డుకుని శ్రీవైష్ణవుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. దీనిపై అక్కడి ప్రభుత్వం స్పందించి పవిత్రమైన శోభాయాత్రకు అడ్డంకులు లేకుండా చూడటంతోపాటు ప్రతి యేడాది టిటిడినే శోభయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, హైదరాబాద్‌లో చాత్తాద శ్రీవైష్ణవుల కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఇతర కులాల మాదిరిగా స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామానుజుడి విగ్రహానికి సంప్రోక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి కర్పూరం రాజేందర్, సతీష్‌కుమార్, మచ్చవరం వెంకటేశ్వర్లు, కిషన్, రాజేష్, మధుసూదనస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్లను విధుల్లోకి తీసుకోని విద్యుత్ సంస్థలు

### కార్మిక శాఖను ఆశ్రయించిన కార్మిక సంఘాలు

### 15న ఇరువర్గాలతో కార్మిక శాఖ సమావేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తొలగించిన విద్యుత్ ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తీసుకోకపోవడంతో కార్మిక సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. వేతన సవరణ తదితర డిమాండ్లను నెరవేర్చాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లను గత నెల 24, 25 తేదీల్లో సమ్మె చేశారు. ఎస్మా అమల్లో ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా సమ్మె చేస్తున్నారనే ఆరోపణలతో తెలంగాణ విద్యుత్ సంస్థలు సమ్మె సందర్భంగా 200 మంది ఆర్టిజన్లను విధుల నుండి తొలడించింది. ఇక ఆర్టిజన్ల సంఘాలతో విద్యుత్ సంస్థల యాజమాన్యం జరిపిన చర్చల సందర్భంలో తొలగించిన వారిని వారం పది రోజుల్లోగా తిరిగి విధుల్లోకి తీసుకుంటామని మామీ ఇచ్చాయి. అయితే సమ్మె విరమించి పది రోజులు దాటిపోయినా తొలగించిన ఆర్టిజన్లను తెలంగాణ విద్యుత్ సంస్థలు గడువు పూర్తి అయినా తిరిగి విధుల్లోకి తీసుకోలేదు. దీంతో విద్యుత్ ఆర్టిజన్లకు సంబంధించి తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, ఇదేహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్‌లు కార్మిక శాఖను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థలోలన తొలగించిన ఆర్టిజన్ల విషయమై ఈ నెల 15వ తేదీన విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, కార్మిక సంఘాలతో కార్మిక శాఖ సంయుక్త సమావేశాన్ని నిర్వహించనుంది.

## బీమా ప్రకటనల నిబంధనలు మరింత కఠినతరం

### బీమా నియంత్రణా సంస్థ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** బీమా ప్రకటనలకు సంబంధింన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. వీటికి సంబంధించి పలు ప్రతిపాదనలు చేసింది. బీమా ఉత్పత్తుల ప్రమోషన్ కోసం మీడియా ప్రచారాలను రూపొందించడం, అటువంటి యాడ్స్ ను ఆమోదించడంలో ఇన్స్యూరెన్స్ కంపెనీల సీనియర్ మేనేజ్‌మెంట్‌కు కీలక బాధ్యతలను అప్పగించడం ద్వారా నిబంధనలను కలిగి ఉండాలని తెలిపింది. దీని కోసం ఇన్స్యూరెన్స్ యాడ్స్, డిస్‌క్లోజర్ విషయంలో 2021 నిబంధనలలో సవరణ చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ స్పష్టంగా పేర్కొంది. ఈ సవరణ ప్రకారం ప్రతీ బీమా సంస్థ ఆర్థిక వ్యవహారాలు, మార్కెటింగ్, కంప్లయన్స్ విభాగాల నుండి తప్పనిసరిగా కనీసం ముగ్గురు సభ్యులతో కూడిన ప్రకటనల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ప్రధానంగా వినియోగదారుల కోసం ప్రకటనల రూపకల్పన, ఆమోదానికి సీనియర్ మేనేజ్‌మెంట్‌పై ఎక్కువ బాధ్యతలను అప్పగించడమే ఈ సవరణ లక్ష్యమని తేల్చిచెప్పింది. సవరణ తర్వాత ఏర్పడే యాడ్స్ కమిటీ ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీకి రిపోర్టు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అడ్వర్టైజ్‌మెంట్ కమిటీ సిఫార్సు లను పరిశీలించిన అనంతరం ప్రకటనలను ఆమోదించేందుకు లేదా తిరస్కరించేందుకు బీమా ఉత్పత్తి నిర్వహా కమిటీకి తుది అధికారం ఉంటుందని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతిపాదనల్లో వెల్లడించింది.

### గొర్రెల పంపిణీ పథకంతో ఇతర రాష్ట్రాలకు

# మాంసం ఎగుమతి స్థాయికి ఎదిగిన తెలంగాణ

- ఢిల్లీలో అవార్డులు ఇచ్చి

### గల్లీలో తిడుతున్న బిజెపి: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గొర్రెల పంపిణీ పథకంతో ఒక నాడు మాంసం దిగుమతి చేసుకున్న రాష్ట్రం నేడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో స్వర్గీయ పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య కళాశాల భవన సముదాయాలకు ఆదివారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధిని, పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. రాష్ట్ర పథకాలను, అభివృద్ధి పనులను కేంద్ర మంత్రులే మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవార్డులు ఇస్తూ గల్లీలో మాత్రం బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మత్స్య సంపద అభివృద్ధిలో తెలంగాణ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. 1962కు ఫోన్ చేస్తే పశువుల వద్దకు వెళ్లి సేవలు అందించడం జరుగుతుందన్నారు. 1962 మనం అందుబాటులోకి తెస్తే దాన్ని నఖలు కొట్టి దేశమంతా అమలు చేస్తున్నారని తెలిపారు. పశువైద్య కళాశాల సిద్దిపేటకు ఇచ్చినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశానికే దిక్సూచిగా మారయన్నారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహ్మారావు ఘాట్ నిర్మాణానికి నాటి కాంగ్రెస్ పెద్దలు ఢిల్లీలో అనుమతి ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్‌లో పి.వి.ఘాట్ నిర్మించ డంతోపాటు వెటర్నరీ విశ్వ విద్యాలయానికి పి.వి నరసింహారావు పేరుపెట్టి గౌరవిం చుకోవడం జరిగిందన్నారు. విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.

**75 యేళ్లలో చేయలేని అభివృద్ధిని కెసిఆర్ తొమ్మిదేళ్లలో చేశారు: మంత్రి తలసాని**

75 యేండ్లలో ఎవరూ చేయని అభివృద్ధి పనులను సిఎం కెసిఆర్ నాయకత్వంలో సాగుతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి నాయకులు అవకాలు, చెవకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో 372,000 మంది మత్స్యకారులకు సభ్యత్వం అందించడం జరిగింద న్నారు. మరో లక్ష మందికి సభ్య త్వాలు అందించ డానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో సైతం తెలంగాణ మాది రిగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం లేదన్నారు. 18 యేండ్లు నిండిని మత్స్యకారులకు సభ్యత్వం, 18 యేండ్లు నిండి గొల్ల కుర్మలకు గొర్రెలను పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు లాంటి నాయకుడు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధార్ సిన్హా, పశుసంవర్ధశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మత్స్యకారులకు సభ్యత్వ కార్డులను మంత్రులు పంపిణీ చేశారు.



పశువైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింపచేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రొబేషన్ కాలం ముగిసిన జూనియర్ పంచాయతీకార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింప చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో వారి పాత్ర అధికమన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించే బదులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమిం చిందన్నారు. 4 సంవత్సరాలు ప్రొబేషన్ కాలం పూర్తి చేసిన తరువాత వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని కూనంనేని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2019 ఏప్రిల్ నుంచి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం 2022 ఏప్రిల్‌తో పూర్తయిందన్నారు. వారి ప్రొబేషన్ కాలాన్ని మరొక ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేశారని.. అది కూడా ఈ ఏడాది ఏప్రిల్ 11తో ముగిసిందని గుర్తు చేశారు. నాలుగేళ్ల ప్రొబేషన్ పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయ మన్నారు. 2008 పంచా యతీరాజ్ చట్టం అనుసరించి పంచాయతీ కార్యదర్శుల మూలవేతనం గ్రేట్‌ఫోర్ ఉద్యోగులకు రూ. 21,582 ఇవ్వాల్సి ఉండగా.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రూ. 15000 మాత్రమే ఇస్తున్నారని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ.. 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## త్వరలో రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ సొమ్ము

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14వ విడత నిధులతోపాటు, 13వ విడత సొమ్మును వారికి జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# నీరా పేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దు



సమావేశంలో అభివాదం చేస్తున్న గట్టు రామచంద్రారావు, రామారావుగౌడ్ తదితరులు

### ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల డిమాండ్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** నీరా వల్ల గౌడ వృత్తికి నష్టజరగకుండా చూడాలని ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని పలువురు అఃలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షులు వట్టికూటి రామారావు ఆధ్వర్యంలో కల్లు,నీర తెలంగాణ ప్రభుత్వ పథకాలు అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌టిపి నేత గట్టు రాంచందర్‌రావుగౌడ్‌తోపాటు వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈసంరద్భంగా గటు ్టరాంచందర్‌రావు మాట్లాడుతూ నీరాపేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగేగౌడ వృత్తికి రక్షణ చట్టాలు ఉం డాలని డి మాండ్ చేశారు. గౌడ్‌లు రాజకీయంగా ఎదిగి హక్కులు సాధించుకోవాలన్నారు. జైగౌడ్ ఉద్యమ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతి కల్లు గీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని కల్లుగీతకు బీమాకు, ఎక్స్‌గ్రేషియాకు తేడా ఉండవద్దన్నారు. చట్టసభల్లో గౌడ్‌లకు అవకాశం కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. నీరపరిశ్రమల వల్ల గౌడ్‌లకు అన్యాయం జరగకుండా చూడాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే గౌడ్‌లకు 15శాతం వాటాగా వైన్‌షాపులు కేటాయించాలని జిల్లాపార్టీపదవుల్లో ,ఎమ్మెల్యే ,ఎంఎల్‌సి ,ఎంపి స్తానాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక అధ్యక్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, జైగౌడ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చిట్టిబొమ్మ కిశోర్, శేషగాని నరేష్‌గౌడ్ ,రవిగారి ప్రసాద్, బొంగు రఘుగౌడ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

### మహిళ మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**రామాయంపేట, మే 7, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో ఆదివారం తీవ్రవిషాదం నెలకొంది. హైదరాబాద్ వైపుకు వెళ్తున్న ఒక కారు రామాయంపేట ఆర్టీసి బస్టాండ్ వద్దకు చేరుకోగానే ఆదుపుతప్పి పండ్ల దుకాణాలపై దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమా దంలో ఒక మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలు ఆయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, కారును డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఆదుపుతప్పి రోడ్డుపక్కన పండ్లు అమ్ముకుంటున్న వారిపైకి దూసుకెళ్లింది.

ఈ సంఘటనలో మామిడిపళ్లు అమ్ముకుంటున్న ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రేణుక (55) మరణించగా, రామాయంపేటకు చెందిన జట గడుదుల సత్యనారాయణతో పాటు, కామారెడ్డి జిల్లా బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన గంగమణి, యూపికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలు ఆయ్యాయి. కారు భీబాత్స నికి సంఘటన స్థలంలో పళ్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని, బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రామయంపేట వద్ద పండ్ల వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

### ఫిట్‌కాప్ యాప్ ద్వారా

## 16 వేల మంది పోలీసులకు ఆరోగ్య పరీక్షలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఉద్దేశించిన ఫిట్ కాప్ యాప్ ద్వారా గడచిన ఆరు నెలల వ్యవధిలో 16 వేల మందికి పైగా పోలీసుల ఆరోగ్య పరీక్షలు సమర్థవంతంగా చేయగలిగారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న సిటీ పోలీసులు దీని ద్వారా నిత్యం తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు విధి నిర్వహణలో మరింత చురుకుగా పని చేసేందుకు దోహదపడుతుందని కొత్వాల్ ఆనంద్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫౌం డేషన్ (హెచ్‌హెచ్‌ఎఫ్) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈ యాప్‌ను వాడుతూ కఠిన పరిస్థితుల్లో కూడా



ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ కీలక విధుల్లో రాణిస్తున్న పోలీసులకు రివార్డులు అందించిన కొత్వాల్ ఆనంద్

సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న 60 మంది సిటీ పోలీసులకు కొత్వాల్ ఆనంద్ అవార్డులతో పాటు టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల నిర్వహణలో ఎంత ఒత్తిడితో వున్నా ఆరోగ్యం విషయం లో కచ్చితంగా శ్రద్ధ వహించాలని, ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా వుండాలని కోరారు.

ఈ సందర్భంగా అవార్డులు అందు కున్న పోలీసులు తమ అనుభవాలను వివరించారు. ఆరోగ్యం సవ్యంగా లేని పోలీసుల విషయంలో హెచ్‌హెచ్‌ఎఫ్ నిర్వాహకులు తమ వంతుగా సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ పోలీసు విభాగం జాయింట్ కమిషనర్ (కో..ఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్, డిసిపి సునితారెడ్డి, హెచ్‌హెచ్‌ఎఫ్ ముర్తబా తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# సర్పంచ్‌లపై సిఎంకు ఎందుకింత వివక్ష?

- పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- వారి హక్కుల్ని కాలరాస్తున్న సర్కారు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రభుత్వం చేసిన పనులకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నదని సిఎం కెసిఆర్ సర్పంచులపై ఇంత వివక్ష ఎందుకు చూపుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఛలో ఎన్‌ఆర్‌ఐ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయువు పట్టైన గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడంలో కీలకమైన సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా గ్రామాల్లో హరితహారం వైకుంఠదామాలు డంపింగ్ యార్డులు పల్లె ప్రకృతి వనాలు క్రీడా మైదానాలు పారిశుధ్య నిర్వహణ తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచులు, పాలక మండలి సభ్యులు విజయవంతంగా చేపడుతున్నారని అన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచులకు ఆరు మాసాలుగా నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారు. ఒక్కొక్క సర్పంచ్‌కు రూ.20 నుండి రూ.50 లక్షల నిధులు రావాల్సి ఉంటాయి. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సర్పంచులు బిల్లులు రాక బలవన్మరణాలకు పాల్పడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు వచ్చినప్పుడు డిజిటల్‌కీ సాయంతో మండల పంచాయతీ అధికారులు సర్పంచ్‌లకు సంబంధం లేకుండా నేరుగా కరెంటు చార్జీలు ట్రాక్టర్ వాయిదాలు చెల్లిస్తున్నారని, మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు సైతం పంచాయతీలపైనే భారం వేస్తున్నారు. మండల పంచాయతీ అధికారికి ప్రభుత్వం చెల్లించాల్సి న రవాణా భత్యాన్ని సైతం పంచాయతీలు చెల్లిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వ శాఖల కరెంటు బిల్లులు పెండింగ్ పెడుతూ గ్రామ పంచాయతీలను ముక్కు పిండి వసూలు చేయడం ఏంటన్నారు. ఆరు నెలలుగా ఎసిడిపి నిధులు కూడా రావడంలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాపోయారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికేట్ సమర్పించడం లేదని కేంద్ర ప్రభుత్వం ఆరోపణలు చేసుకుంటూ నిధుల విడుదల జాప్యం చేస్తూ సర్పంచులకు బలి చేస్తున్నారు. మహిళకు కేటాయించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో మహిళకు కూర్చోబెట్టాలని హితవు పలికారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకువచ్చి పనులు చేపట్టామని ఆరునెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సి న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రాంట్లు మాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు అప్పుల ఊబిలో నుండి బయట పడేలా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచులు కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖర్గేను చంపుతామంటే ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే

జుబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

మణికంఠ రాథోడ్‌ను బిజెపి నుంచి బహిష్కరించాలి

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను చంపడమంటే ప్రజాస్వామ్యాన్ని హత్యచేయడమే అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఖర్గే నాయకత్వాన్ని ఎదుర్కోలేక వారి కుటుంబాన్ని హత్య చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఖర్గే, కుటుంబ సభ్యులను అంతమొందిస్తానంటూ బిజెపి నాయకుడు మణికంఠ రాథోడ్ మాట్లాడిన ఆడియో బయటకి వచ్చిన నేపథ్యంలో సంబంధిత అంశంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం జుబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌తో కలిసి ఫిర్యాదుచేశారన్నారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మణికంఠ రాథోడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జుబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశామని స్పష్టంచేశారు. మల్లిఖార్జున ఖర్గే కుటుంబ సభ్యులను చంపితే అధికారంలోకి వస్తామని బిజెపి అనుకోవడం భ్రమ అన్నారు. హైదరాబాద్-కర్నాటక పరిధిలో వచ్చే చిత్తాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గతంలో మల్లిఖార్జున ఖర్గే ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ప్రియాంకఖర్గే ఎమ్మెల్యేగా ఉన్నారు. మరో సారి ప్రియాంక గెలివబోతున్నారన్నారు. ప్రియాంక మీద పోటీ చేసేందుకు అభ్యర్థి లేక 30 క్రిమినల్ కేసులు, నగర బహిష్కరణ శిక్షణ ఎదుర్కొంటున్న రౌడి షీటర్ మణికంఠ రాథోడ్‌ను నిలబెట్టింది. ప్రియాంక, ఖర్గేను ఓడించేందుకు జాతీయ నాయకులు అందరూ చిత్తాపూర్లో మోహరించారన్న రేవంత్‌రెడ్డి అక్కడ ఆయన ఓడిపోయేటువంటి అవకాశం లేదన్నారు.

మల్లిఖార్జున ఖర్గే 50 సంవత్సరాల నుంచి ప్రజాసేవలో ఉన్నారన్నారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా పలు కార్యక్రమాలు చేపట్టారన్నారు. గుల్బర్గ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన్ను పార్టీ అధ్యక్షునిగా ఓటు వేసి ఎన్నుకున్నారన్నారు.

# ఆరోగ్య సూచీల్లో నంబర్ వన్‌గా నిలవాలి

- చికిత్స అనంతరం కూడా మానిటరింగ్ చేయాలి
- అవసరం ఉంటేనే పైఆసుపత్రులకు రిఫర్ చేయాలి
- ప్రైవేటులో సి-సెక్షన్లపై పరిశీలన చేయాలి
- వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని ఆరోగ్య సూచీల్లోనూ మొదటిస్థానానికి చేర్చాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య, ఆరోగ్య శాఖకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రజారోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నూతనోత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం పరిధిలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై మంత్రి హరీష్ రావు ఆదివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే క్రమంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందులు, వైద్య పరికరాలు, సిబ్బంది కొరత సహా మరేఇతర ఇబ్బందులు లేకుండా చూసుకుంటుందన్నారు. ప్రభుత్వ కృషికి తోడు ఆరోగ్య శాఖలోని ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతతో సహకరించాలన్నారు. అందరం కలిసి పని చేయడం వల్ల ఆరోగ్య రంగంలో దేశంలోనే మూడో స్థానానికి చేరామని మంత్రి గుర్తు చేశారు. ఇంతటితో ఆగకుండా మొదటి స్థానానికి చేరడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

జిల్లా ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయంలో డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలదే కీలక పాత్ర అన్నారు. ఒక రోగి పీహెచ్‌సీ పరిధి దాటి రిఫరల్ ఆసుపత్రి వద్దకు వచ్చి చికిత్స చేయించుకొని తిరిగి వెళ్లాక, ఆ పేషంట్ పరిస్థితిపై మానిటరింగ్ చేయాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. జిల్లా పరిధిలోనే మెడికల్ కాలేజీలు వచ్చాయి కాబట్టి అక్కడే మంచి వైద్యం అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అవసరం అయితేనే ఉస్మానియా, గాంధీ, నిమ్స్ వంటి ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. బస్తీ దవఖానాల్లో ఓపీ పెరగాలని, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల వరకు దవఖానా తెరచే ఉంటుందని చెప్పేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎఎన్సీ చెకప్స్ సక్రమంగా నిర్వహించాలని, గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి హరీష్ రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ డెలివరీలను ప్రోత్సహించాలన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో సీజేరియన్లు ఎక్కువగా జరుగుతుండటం పట్ల పరిశీలన చేయాలని.. వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పనిచేసే వైద్య సిబ్బందికి ప్రోత్సాహకాలు ఉంటాయని.. ఇదే సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ.. రాష్ట్రానికి మంచి పేరు తేవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆకాంక్షించారు.

# కొత్త పార్టీ యోచన లేదు

- కెసిఆర్‌ను ఢీకొట్టగలిగే పార్టీతోనే శీనన్న పయనం
- సర్కార్ వ్యతిరేక ఓటును చెల్లాచెదురు కానివ్వం
- అభిమానులే పొంగులేటికి అధిష్ఠానం
- 'ప్రభాతవార్త'తో సీనియర్ నేత తుళ్లూరి బ్రహ్మయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** తెరచాటు ఒప్పందాలు.. చీకటి చర్చలు శ్రీనన్న నైజం కాదని పొంగులేటి ప్రధాన అనుచరుడు, సీనియర్ నేత తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. అభిమానులు, అనుచరులనే అధిష్ఠానంగా భావించే పొంగులేటి వారికి తెలియకుండా ఎటువంటి రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకోబోరని స్పష్టం చేశారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో బ్రహ్మయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ అవి కేవలం ఊహాగానాలేనని అన్నారు. కేసీఆర్‌ను గద్దె దించడమే తమ ఎజెండా అని ఇప్పటికే పొంగులేటి ప్రకటించారని ఈ క్రమంలో కొత్త పార్టీతో సర్కార్ వ్యతిరేక ఓటును చీల్చే చర్యలు తమ పైపు నుండి ఉండబోవని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలని కొందరి అభిమానులు కోరుకోవడంలో తప్పు లేదని అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అటువంటి అవసరం లేదని అన్నారు. ప్రధాన రాజకీయ పక్షాల నుండి ఆహ్వానాలు అందుతున్నప్పటికీ అనుచరులు, అభిమానుల అభిప్రాయాల సేకరణ కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తవగా, ఈ నెల 14న ఖమ్మం నియోజకవర్గంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనంలో కూడా అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయంగా ప్రకటన చేస్తారని అన్నారు. నూతన రాజకీయ పార్టీ స్థాపన అన్నది మాత్రం ఊహాగానమేనని స్పష్టం చేశారు.

# 'ది కేరళ స్టోరీ'కి తమిళనాడులో భారీ షాక్

ప్రదర్శన నిలిపివేతకు థియేటర్ల యజమానుల నిర్ణయం

థియేటర్లపై దాడులు జరగొచ్చని ఆందోళన




**చెన్నై, మే 7:** వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ'కి తమిళనాడులో భారీ షాక్ తగిలింది. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్ల యజమానులు సినిమా ప్రదర్శనను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. చెన్నై, కోయంబత్తూర్, మదురై, సేలంతోపాటు పలు నగరాల్లోని మల్టీప్లెక్స్‌ల్లో సినిమా ప్రదర్శనను రద్దు చేశారు. ఈ సినిమాను ప్రదర్శించడం వల్ల శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని, అది మిగతా సినిమా ప్రదర్శనలపైనా పడుతుందని, తమ ఆదాయానికి దెబ్బ తగులుతుందని 'థియేటర్ ఓనర్స్ అసోసియేషన్' సీనియర్ సభ్యుడొకరు తెలిపారు. అయితే, తమిళనాడు ప్రభుత్వం మాత్రం అధికారికంగా ఈ సినిమాపై నిషేధం విధించలేదన్నది గమనార్హం. ఈ సినిమా ప్రదర్శనను వ్యతిరేకిస్తూ తమిళనాడులోని నామ్ తమిళర్ కచ్చి(ఎన్‌టికె) శనివారం చెన్నైలో నిరసన చేపట్టింది. చెన్నైలోని అన్నానగర్ ఆర్చ్ సమీపంలోని స్కైవాక్ మాల్ వద్ద ఆ పార్టీ అధినేత, నటుడు, దర్శకుడు సీమన్ నేతృత్వంలో కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సినిమాపై నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ జెండాలు పట్టుకొని థియేటర్లలోకి ప్రవేశించి నినాదాలు చేశారు. సినిమాను ప్రదర్శించవద్దని థియేటర్ల యజమానులకు, చూడొద్దని ప్రేక్షకులకు సీమన్ విజ్ఞప్తి చేశారు. ఒవేళ తమ హెచ్చరికల్ని కాదని ప్రదర్శిస్తే స్క్రీన్లతోపాటు థియేటర్లను ధ్వంసం చేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో థియేటర్ల యజమానులెవరూ ఈ సినిమా ప్రదర్శన పట్ల ఆసక్తి చూపడంలేదు. దర్శకుడు సుదీప్తోసేన్ తెరకెక్కించిన ఈ సినిమాలో కేరళలో తప్పిపోయిన 32వేలమంది యువతులు ఏమయ్యారు, ఎక్కడున్నారు అన్న ఇతివృత్తంతో కథ నడిపించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను నిషేధించాలని పలువురు కోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. కేరళ హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టు కూడా సినిమా విడుదలకే మొగ్గు చూపాయి.

# డబుల్ ఇంజన్ సర్కార్లలో ఎవరికి 40% కమీషన్?

ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ



**బెంగళూరు, మే 7:** కర్ణాటకలో అవినీతిపైప్రధాని మౌనం వీడాలని, మోడీ చెపుతున్న డబుల్ ఇంజన్‌ప్రభుత్వంలో ఏ ప్రభుత్వానికి 40శాతం కమిషన్ వచ్చిందో చెప్పాలని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఆదాని అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తినందువల్లనే ప్రధాని తనపై అనర్హత వేటువేసారని అన్నారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉందని, కర్ణాటకలో అవినీతి పెచ్చుమీరిందని ప్రధానికి కూడా తెలుసునని రాహుల్‌పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగాల్లో ఎప్పుడూ డబుల్ ఇంజన్‌ప్రభుత్వం అని ఉదహరించేవారని, ఈసారి ఈ డబుల్ ఇంజన్‌ను తస్కరించారని ఎద్దేవాచేసారు. కర్ణాటకలోని అనేకల్ ప్రాంతంలోజరిగిన బహిరంగసభలో రాహుల్‌మాట్లాడుతూ కర్ణాటకలో 40శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తున్నదని ప్రజలే బాహాటంగాచెపుతున్నారన్నారు. ఇపుడు మోడీజీ ఏ ప్రభుత్వం 40 శాతం కమిషన్ తీసుకుంటే కర్ణాటకప్రజలకు తెలియజెప్పాలని కోరారు. కర్ణాటకలోని కాంట్రాక్టర్ల సంఘం తమనుంచి ప్రభుత్వం 40శాతం కమిషన్ వసూలుచేస్తోందని, భారీగా లంచాలుపెరిగాయని మోడీకి ఫిర్యాదులుచేస్తే ఇప్పటివరకూ స్పందనలేదన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లనియామకంలో భారీ ఎత్తున అవినీతిజరిగిందని, ఒకదానివెంట మరోటి కుంభకోణాలు వెల్లువెత్తాయని, అసిస్టెంట్‌ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్‌లోకూడా అవినీతి జరిగిందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. మైసూరు శాండల్ కుంభకోణంలో ఎమ్మెల్యే కుమారుడు ఎనిమిదికోట్ల నగదుతో పట్టుబడ్డాడని, మరో బిజెపి ఎమ్మెల్యేల అయితే 2500 కోట్లు ఇస్తే ముఖ్యమంత్రి పదవి కూడా ఇస్తారని చెప్పారని రాహుల్ గుర్తుచేసారు. 91సార్లు తనను కాంగ్రెస్ నిందించిందని చెపుతున్నమోడీ ముందు కర్ణాటకప్రజలకు అవినీతిపై చర్యలను వివరించాలని, ఎంతమందిని జైలుకుపంపించారన్నది చెప్పాలని డిమాండ్‌చేసారు. పారిశ్రామికవేత్త ఆదానితో ఉన్న సంబంధాలేమిటని ప్రధానిమోడీని కోరామని పార్లమెంటులో తానుప్రశ్నించినందుకే తనపై అనర్హత వేటువేసారన్నారు. తాను ప్రశ్నించినందుకే అనర్హత వేటువేస్తే అవినీతి మయం చేసిన కర్ణాటకలో ఎంతమంది నేతలపై ప్రధాని వేటు వేయాలని ఆయన ప్రశ్నించారు. మూడేళ్లక్రితం దొంగతనంగా మీ ప్రభుత్వం వచ్చిందని, ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి వారికి లబ్ధిచేకూర్చి మీరుప్రభుత్వంలోకి వచ్చారన్నారు.

# అమెరికాలోని మాల్‌లో కాల్పులు

పోలీస్ అధికారిసహా 8మంది మృతి

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈ ఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అమెరికాలో తుపాకీ సంస్కృతి పెరిగిపోయిందనేందుకు ఇలాంటి ఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ యేడాదిలో సగటున వారానికో కాల్పుల ఘటన జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# మళ్లీ రానున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న బిజెపి రాష్ట్రంలో వరుస పర్యటనలు, కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బిజీబిజీగా ఉన్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర కీలక నేతలు ఇక తెలంగాణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ తెలంగాణకు రాబోతున్నారని బిజెపి శ్రేణుల్లో సన్నాహాలు మొదలయ్యాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారంతో కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా... మరుసటి రోజు తెలంగాణకు రాబోతున్నట్లు తెలుస్తోంది.

# మణిపూర్ నుంచి తెలంగాణ విద్యార్థులు నేడు ఉదయం రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకు వస్తున్నారు. ఇంఫాల్ నీట్ సహా పలు విద్యాసంస్థల్లో తెలంగాణ విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులంతా గదులకే పరిమితమై తినేందుకు తిండి సైతం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.

మణిపూర్‌లో రాష్ట్రానికి సంబంధించిన 250 మంది విద్యార్థులను విమానం ద్వారా రాష్ట్రానికి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఆదివారం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానాన్ని విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు జరిగినప్పటికీ కుదరలేదు ఈ మేరకు తెలంగాణ సిఎస్ శాంతికుమారి మణిపూర్ సిఎస్‌తో మాట్లాడారు. మణిపూర్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ సమన్వయం చేస్తూ వస్తున్నారు. దీంతో సోమవారం ఉదయం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానం రానున్నట్లుగా తెలుస్తున్నది. మరోవైపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ ఇన్‌చార్జీగా డిఐజి సుమతిని నియమించినట్లు డిఐజి తెలిపారు. మణిపూర్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మన పౌరులను ఇక్కడికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. కొందరు విద్యార్థులు సొంత చార్జీలు పెట్టుకుని కోల్‌కత్తా వెళ్లడంతో వారిని కూడా తీసుకొచ్చేందుకుమ ప్రత్యేక విమానం ఇంఫాల్ నుంచి కోల్‌కత్తా వెళ్లి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరనుంది.

# రాజకీయాల్లో అత్యంత నిజాయితీ నేత దామోదరం సంజీవయ్య

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హెచ్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాజకీయాల్లో అత్యంత నిజాయితీ గల నాయకులు దామోదరం సంజీవయ్య అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, ఏఐసిసి మాజీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్‌రావు, లక్ష్మణ్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిల ఫైల్స్ ఇవ్వండి

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్ము ను ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్ చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూఊపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

# సొంతగడ్డపై చేతులెత్తేసిన రాజస్థాన్ రాయల్స్

- నాలుగు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విక్టరీ




**జైపూర్, మే 7:** సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది ఆరెంజ్ ఆర్మీ హోరాహోరీగా జరిగిన పోరులో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. చివరి ఓవర్‌లో హైడ్రామాకు దారితీసింది. చివరి బంతికి ఐదు పరుగులు అవసరమైన సమయంలో సందీప్ నోబాల్‌వేసాడు. ఆ బంతికి సమద్ ఔట్ అయ్యాడు. అయితే నోబాల్‌ఖకావడంతో నాలుగుపరుగులు విజయానికి అవసరం వచ్చింది. ఆ బాల్‌ఫ్రీహిట్ అవడంతో సమద్ సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని తెచ్చాడు. 2015 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోక ఇదిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 217 పరుగులుచేసింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది.హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్‌శర్మ 34 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 55పరుగులుచేసాడు. రాహుల్‌త్రిపాఠి 29 బంతుల్లో రెండుఫోర్లు మూడు సిక్స్‌లతో 47 పరుగులుచేసాడు. అన్మోల్‌ప్రీత్ 25 బంతుల్లో నాలుగుపోర్లు ఒక సిక్స్‌తో 33 పరుగులుచేసాడు. గ్లెన్‌ఫిలిప్స్‌ఐ ఏడు బంతుల్లో 25పరుగులు, ఒకఫోర్ మూడు సిక్స్‌లు కూడా బాదాడు. హెన్రిచ్‌క్లాసెన్ 12 బంతుల్లో రెండుఫోర్లు రెండుసిక్స్‌లతో 26 పరుగులుచేసి రాణించారు.చివరిలో ఏడు బంతుల్లో 17 పరుగులుచేసి హైదరాబాద్‌కు సమద్ విజయం తెచ్చాడు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా కుల్దీప్‌యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ చెరోవికెట్ తీసారు. భారీ టార్గెట్‌తో వచ్చిన సన్‌రైజర్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. యువ ఓపెనర్లు అన్మోల్‌ప్రీత్, అభిషేక్‌శర్మలు మంచి స్టార్ట్ ఇచ్చారు. ఈ యంగ్ ఓపెనర్లు వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. అయితే ఈ జోడీకి చాహల్‌బ్రేకులువేసాడు. 25 బంతుల్లో 33 పరుగులుచేసిన అన్మోల్‌ప్రీత్‌సింగ్‌చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 51 పరుగుల వద్ద తొలివికెట్‌నష్టపోయింది ఆరెంజ్ ఆర్మీ అయితే మొదటి వికెట్ చేజారినా తర్వాతకూడా మంచి భాగస్వామ్యం ఆరెంజ్ ఆర్మీకి లభించింది. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠితో కలిసి స్కోరుబోర్డును ముందుకుతీసుకువెళ్లారు. ఈ ఇద్దరు వీలుచిక్కినపుడల్లా సిక్సర్లు ఫోర్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో అభిషేక్ తన అర్ధసెంచరీపూర్తిచేసాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అభిషేక్‌శర్మ ను అశ్విన్ పెవిలియన్ పట్టించాడు. అశ్విన్ బౌలింగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌క్రీజును వీడాడు. 34 బంతుల్లో ఈ యువబ్యాటర్ 55 పరుగులుచేసాడు. తర్వాత వచ్చిన హెన్రిచ్‌క్లాసెన్ వచ్చీరావడంతోనే మెరుపులు మెరిపించాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లతోస్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. అయితే ఈమెరుపులకు చాహల్ అడ్డుకట్టవేసాడు. 12 బంతుల్లో 26 పరుగులుచేసిన క్లాసెన్ చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 157 పరుగులవద్ద మూడో వికెట్‌పడింది. ఇక అప్పటికే జోరుమీదున్న రాహుల్‌త్రిపాఠిని కూడా చాహల్ క్రీజునుంచి బయటికి పంపించాడు.త్రిపాఠి 29 బంతుల్లో 47 పరుగులుచేసి బౌండరీమాద జైస్వాల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్‌ఖ అయ్యాడు. ఇక అదే ఓవర్‌లో మార్క్‌రమ్‌ని కూడా ఔట్‌చేసి ఆరెంజ్ ఆర్మీకి భారీ షాకిచ్చాడు చాహల్. దీనితో 174 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. చాహల్ 18వ ఓవర్‌లోకేవలంమూడుపరుగులిచ్చి రెండువికెట్లుతీసాడు. దీనితో హైదరాబాద్ చివరి రెండు ఓవర్లలో 41పరుగులుచేయాల్సివచ్చింది. 19వ ఓవర్‌లో గ్లెన్‌ఫిలిప్స్ రెచ్చిపోయాడు. కుల్దీప్ వేసిన ఆ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతోపాటు ఓ ఫోర్ బాదాడు. మొదటి నాలుగు బొంతుల్లో 22పరుగులుచేసిన ఫిలిప్ ఐదో బంతి భారీ షాట్ ఆడబోయి క్యాచౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో 17పరుగులు అవసరం వచ్చాయి. ఆ ఓవర్ సందీప్ వేస్తే మొదటి నాలుగు బంతుల్లో 11పరుగులు చేసాడు సమద్. చివరి రెండు బంతులకు ఆరుపరుగులు అవసరం అయ్యాయి.ఐదో బంతికి సింగిల్‌మాత్రమే సందీప్ వదిలాడు. చివరిబంతికి సందీప్‌నోబాల్‌వే సాడు. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరం అయ్యాయి. ఆ బాల్‌ఫ్రీహిట్‌ఇవ్వడంతో సమద్‌సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు సొంతగడ్డపై రాజస్థాన్ రెచ్చిపోయింది. జట్టు టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో హైదరాబాద్‌ముందు భారీ టార్గెట్‌ను సెట్‌చేసింది. టాస గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయానికి తగున్యాయంచేసారు. రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 214 పరుగులుచేసింది. ఆ జట్టు బ్యాటర్లలో జోస్‌బట్లర్ 59 బంతుల్లో 95 పరుగులుచేసాడు.పదిఫోర్లు, నాలుగుసిక్సర్లుకూడా లాగేసి అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అయితే ఐదు పరుగులతేడాతో ఎంచరీమిస్ అయ్యాడు గత నాలుగు మ్యాచ్‌ల్లో బట్లర్ విఫలమైన సంగతి తెలిసిందే.సంజూశాంసన్ 38 బంతుల్లో 66పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లు కొట్టాడు. యశస్విజైస్వాల్18 బంతుల్లో 35పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతోరాణించాడు. రాజస్థానన బ్యాటింగ్‌ముందు ఆరెంజ్‌ఆర్మీ బౌలర్లు తేలిపోయారు. మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్‌లు చెరొకవికెట్‌తీసారు.

# 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్

≫ ఉద్యోగుల భర్తీ పేరుతో లక్షలాది మంది నిరుద్యోగులను దారుణంగా మోసం చేసిన తీరును ఈ నిరుద్యోగ మార్చ్ ద్వారా ప్రజల్లో ఎండగడతామన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటం చేస్తామన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కెటిఆర్ రాజీనామా చేసే వరకు ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించే వరకు పోరాటం చేస్తామన్నారు. పరీక్షల రద్దుతో నష్టపోయిన నిరుద్యోగులందరికి రూ.లక్ష పరిహారం ఇచ్చే వరకు నిరుద్యోగుల పక్షాన పోరాడం అన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిరుద్యోగ మార్చ్ అనంతరం వచ్చే నెలలో హైదరాబాద్‌లో మిలియన్ మార్చ్ నిర్వహించి ప్రభుత్వానికి కళ్లు తెరిపిస్తామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని నిరుద్యోగులందరికి మద్దతుగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని బిజెపి అధికారంలోకి రాగానేఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభిస్తాం అన్నారు. యుపిఎస్‌పి తరహాలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి ప్రతియేటా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని, లీకేజీ ఆస్కారం లేకుండా పకడ్బందీగా పోటీ పరీక్షలను నిర్వహిస్తామన్నారు.

## 'జవాన్'తో సందడి చేయనున్న షారూఖ్



ఈ ఏడాది జనవరిలో పఠాన్‌తో బాక్సాఫీసు వద్ద సెన్సేషనల్ రికార్డులు క్రియేట్ చేశారు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్.. ఇపుడు మరోసారి జవాన్‌గా ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమయ్యారు. మాస్ అండ్ కమర్షియల్ సినిమాలను తెరకెక్కించటంలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న దర్శకుడు అట్లీ దర్శకత్వంలో జవాన్ చిత్రం రూపొందు తోంది.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై గౌరీ ఖాన్ ఈచిత్రానిన భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఓమాస్క్ ధరించిన హీరో పదునైన ఈటెను పట్టుకుని ఎగురుతున్నాడు. పోస్టర్‌ను గమనిస్తే మరోసారి షారూఖ్ మాస్ అండ్ ఇన్‌టెన్స్ క్యారెక్టర్‌తో ఆకట్టుకోనున్నారని స్పష్టమవుతోంది..షారూఖ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలకపాత్రలో నటిస్తున్నారు. లేడీ సూపర్‌స్టార్ నయనతార, ఈచిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్, టైటిల్, అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది.. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే 200 మంది ఇళయరాజాలను తయారు చేస్తా: ఇళయరాజా...


శర్మన్ జోషి, శ్రియా శరణ్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్.. మ్యాస్ట్రో ఇళయరాజా సంగీత సారథ్యం వహిస్తున్న మల్టీ లింగ్వువల్‌మ్యూజికల్ మూవీ మే 12న విడుదలకానుంది..తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ మంత్రి కెటిఆర్, ఇళయరాజా చేతులమీదుగా మ్యూజిక్‌స్కూల్ జ్యూక్ బాక్స్‌ను విడుదల చేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. ఇళయరాజాగారితో కలిసి ఈ వేదికపై ఇలా ఉండటానికి అరుదైన గౌరవంతా భావిస్తానని అన్నారు. ఆయనకు పెద్ద ఫ్యాన్‌ని అని అన్నారు. ఎంటైర్‌టీంకు అభినందనలు అని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తుంటే చక్కగా తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాపారావుగారు, నాకు 16-17ఏళ్లుగా తెలుసు



అన్నారు. తెలం గాణ ఉద్యమంలో మా వెనుక ఉండి బాగా సపోర్ట్‌చేశారన్నారు.. తెలంగాణ ఏర్పడ్డాక ఐదేళ్లపాటు సలహాదారుగాపనిచేశారని అన్నారు. ఈసినిమాకు మ్యూజిక్ స్కూల్ అని పేరు పెట్టారు కానీ, మ్యూజిక్ యూనివర్సిటీ లాంటి ఇళయరాజాగారి పక్క నిలబడే అవకాశం ఇపుడు కల్గిందన్నారు. ఈచిత్రం మంచిసక్సెస్‌కావాలనికోరుకుంటున్నానని అన్నారు. అలాగే తెలంగాణలో ఇళయరాజాగారుఏ మంచి మ్యూజిక్ యూనివర్సిటీని లీడ్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఆయన అంగీకరిస్తే అది మాకెంతో గర్వకారణమని అన్నారు.గౌరవంగా భావిస్తానని అన్నారు.. మే 12న రిలీజ్ అవు తున్న ఈచిత్రాన్నిచూసి పెద్ద సక్సెస్ చేస్తారని భావిస్తున్నానని అన్నారు. పాపా రావుగారు మరెన్నో మంచిసినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇళయరాజా మాట్లా డుతూ, కెటిఆర్‌గారే స్వయంగా కోరితే కాదంటానా అన్నారు.. కచ్చితంగా చేస్తామనే చెబుతా మని అన్నారు. మ్యూజిక్ నేర్చుకుంటే వయొలిన్స్ ఉండదు అన్నారు. మోసం ఉండదన్నారు.ప్రజల మధ్య స్నేహం పెరుగు తుందన్నారు. ఫ్యామిలీతో మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. మంత్రి కెటిఆర్ గారు చెప్పినట్టు ఇక్కడ మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే. నేను ఒకటి రెండు కాదు.. 200 మంది ఇళయరాజాలను మీనుంచి తయారుచేస్తానని అన్నారు. మనదేశం నుంచి విదేశాలకు వెళ్లిగొప్పగా సంగీతాన్ని ప్రదర్శిం చాలని, నేనుచేసి చూపిస్తానని అన్నారు. మన దేశంలో ఎంతో శక్తివంతమైన ప్రజలున్నారని తెలిపారు. నేను దాని రుజువుచేస్తానని అన్నారు. కెటిఆర్‌గారి రిక్వెస్ట్‌నునేడు యాక్సెప్ట్ చేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు పాపారావు బియ్యాలమాట్లాడుతూ, ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో షాన్, శ్రియాశరణ్, నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్, అభిషేక్ నామా, ఆదిత్య గుప్తా, జయేష్ రంజన్ పాల్గొన్నారు.

## యూనిక్ కాన్సెప్ట్‌తో 'ఊరు పేరు భైరవకోన'

ప్రామిసింగ్ యంగ్ హీరో సందీప్ కిషన్, టాలెంటెడ్ దర్శకుడు విఐ ఆనంద్ ఫాంటసీ అండ్ అడ్వెంచరస్ యాక్షన్ మూవీ ఊరు పేరు భైరవకోన.. విడుదలకు సిద్ధమైంది..హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత . తాజా ఆదివారం టీజర్‌ను విడుదల చేశారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఉన్న గరుడ పురాణంలోని నాలుగుపేజీలు కన్పించకుండా పోయాయని వివరించే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమవుతుంది.. భైరవకోన అని పిలవబడే



ఈ ఫాంటసీ ప్రపంచంలోకి రావటమే తప్పితే.. బయటికి పోవటం ఉండదు.. హీరో సమాధానలు వెతకటానికి అక్కడకు చేరుకుంటాడు.. కథ కొత్తగా, కథనం ఎంగేజింగ్‌గా ఉంది.. ఫాంటసీ సబ్జెక్టులను అందించటంలో దిట్టఅయిన విఐ ఆనంద్‌భైరవకోనని అద్భుతంగా తీర్చిదిద్దారు. సందీప్ కిషన్ యాక్షన్ అవతార్‌లో కన్పించారు. రాజ్‌తోట అందించిన సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంది.. శేఖర్‌చంద్ర బ్యాగ్రౌండ్ స్కోర్ విజువల్స్‌ను ఎలివేట్ చేసింది.. టీజర్ సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పింది.. వర్షా బొల్లమ్మ, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడారు.. బర్త్‌డే రోజున టీజర్ విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.తొలిసారి చండీయాగం చేసి టీజర్ విడుదల చేయటం చాలా పాజిటివ్‌గా ఉందన్నారు. రాజేష్ దండాతో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు అన్నిటికన్నా బాగా కుదిరిన విషయం.. అనిల్‌గారని, నాకు ఎపుడూ తోడుండేది అనిల్ అన్నారు. ఆయన నుంచి చాలా విషయాలునేర్చుకున్నానని తెలిపారు. అనిల్‌గారు లేకుంటే ఈసినిమా ఇక్కడి దాకా వచ్చేది కాదన్నారు. టీజర్ అందరికీ నచ్చటం ఆనందంగా ఉందన్నారు. విఐ ఆనంద్ మాట్లాడుతూ, టైగర్‌సినిమా తనకు మంచి గుర్తింపు నిచ్చిందన్నారు. సందీప్ నమ్మకం వలనే ఈసినిమా సాధ్యమైందన్నారు. సందీప్ పుట్టినరోజున ఈ చిత్రం టీజర్‌విడుదల కావటం అనందంగా ఉందన్నారు. యూనిక్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అదే సమయంలో ఫుల్ ఎంటం టైన్‌మెంట్ ఉంటుందన్నారు. సూపర్ నాచురల్ ఫాంటసీ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నిర్మాత రాజేష్‌గారు ఎక్కడా రాజీపడకుండా పూర్తి సహకారంఅందించారని తెలిపారు. అనిల్ సుంకర, కావ్య థాపర్, నిర్మాత రాజేష్ దండా తదితరులుమాట్లాడారు.



## నెటిజన్లు ఫిదా!

రుహాని శర్మ.. 'చిలసౌ' మూవీతో తెలుగులోఎంట్రీ ఇచ్చింది.. ఈసినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇందులోనటించినందుకు గానూ ఉత్తమ డెబ్యూ నటిగా సైమా అవార్డును సొంతం చేసుకుంది..ఆపై హిట్‌మూవీతో అలరించింది.. ఇదిలా ఉండగా సోషల్‌మీడియాలోఆమె అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటోంది.. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్లు ఫిదా అవుతు న్నారు.. గ్లామరస్ పిక్స్‌తో కుర్రాళ్లను ఆకట్టుకుంటోంది.. బ్లాక్ డ్రెస్‌లో ఉన్నఫొటోలను షేర్ చేసింది.. ఈడ్రెస్‌లో ఈ భామ మరింత హాట్‌గాకన్పిస్తోందనేకామెంట్లు వస్తున్నాయి.. ఈ ఫొటోకు ఇప్పటిదాకా 70వేలకు పైగా లైకులు పచ్చిపడ్డాయి.. అంతేకాదు కామెంట్లు కూడ వచ్చిపడుతున్నాయి.. లుక్స్‌తో కిల్ చేస్తోంది.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోందిపుడు.. కాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 1.2 మిలియన్లమంది ఫాలోవర్స్ ఉన్నారు.

## సూపర్‌స్టార్ మూవీలో సీనియర్ భామ



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకతంలో ఓ సినిమా చేస్తున్నా రు. ఈసినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త విన్పిస్తోంది.. ఈసినిమాలో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ కీలకపాత్రలో నటిస్తోం దనే ప్రచారం వచ్చింది.. మరి ఆమె ఓ పాత్రలో కన్పిస్తుందో తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి. కాగా త్రివిక్రమ్ తన ప్రతి సినిమాలో సీనియర్ హీరోయిన్స్‌ను అత్త, తల్లి పాత్రలు చేస్తుంటారు..మరి ఇందులోకాజోల్ కు ఏ పాత్ర ఇస్తారో అని అభిమానుల్లో చర్చ సాగు తోంది.. కాగా ఈచిత్రంలోని ఓయాక్షన్ సీన్ కోసం సారథి స్టూడియోస్‌లో ఓభారీ సెట్ వేస్తు న్నారు.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడ ఒకేసారి రిలీజ్ చేసేందుకు యూనిట్ ప్లాన్‌చేస్తోంది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీఎత్తు ఈసినిమాను నిర్మిస్తోంది.. ఈసినిమా మహేష్ కెరీర్‌లో28వ చిత్రంగా రాబోతోంది. ఈచిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారనే విషయం తెలిసిందే.

## బోయపాటి, రామ్ చిత్రం డబ్బింగ్ ప్రారంభం



బ్లాక్ బస్టర్‌మేకర్ బోయపాట శ్రీను,ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీచిత్రం బోయపాటిరాపో.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. టాలీవుడ్ క్రేజీ ప్రాజెక్టు ల్లో ఒకటిగా రూపొందుతున్న ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెం ట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబో తున్నాయి... పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో అత్యంత నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు ప్రారంభ మయ్యాయి.. ఈ మేరకు డబి ్బంగ్ స్టూడియో నుంచి దర్శకుడు బోయపాటి ఫొటోని మేకర్స్ రిలీజ్ చేశారు.. ఇటీవల విడుదల చేసిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స ్పందన వచ్చింది. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌లో రామ్‌కు జోడీగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ పాత్రల్లో కొంతమంది ప్రముఖ నటులు నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

## ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యా: నందిని రెడ్డి

సంతోష్ శోభన్ తదుపరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్నీ మంచి శకునములే' లో కన్పించనున్నారు. నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ ఫ్యామిలీ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించింది.. కాగా యూనిట్ కొన్ని వీడియోలను రిలీజ్ చేసింది.. ఇపుడు దర్శకుడరాలి వంతు వచ్చింది..అందమైన ఇంటిలో ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపటం కోసం నగరానికి దూరంగా ఉంటున్నట్టు నందిని రెడ్డి పేర్కొన్నారు. సినిమా అనేది తన జీవితంలో ఒక భాగం మాత్రమేనని తెలిపారు.. నందిని రెడ్డి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నపుడు కేవలం కొద్దిమంది లేడీ టెక్నీషియన్లు మాత్రమే ఉండేవారని పేర్కొంది.. తాను ఒంటరి తల్లి వద్ద పెరిగానని ఆమె పేర్కొంది.. దివంగత తండ్రి తన మొదటి సినిమా చూడలేకపోయినందుకు చాలా నిరాశకు లోనైనట్టు తెలిపింది.. సక్సెస్ అంటే నాకు నచ్చినకథలు, మా మార్గంలో చెప్పుకునే స్వేచ్ఛ అని పేర్కొన్నారామె..అన్నీ మంచి శకునములే చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమని,ఎందుకంటే తన ఎమోషన్స్ ఎక్కువ భాగం ఉన్నాయని పేర్కొన్నారు. ఈచిత్రం ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని పేర్కొంది. ఈచిత్రం ఈనెల 18న విడుదలకానుంది.




## 'అఖండ-2' తాజా సమాచారం

యాక్షన్ చిత్రాల సంచలన దర్శకుడు బోయపాటి శ్రీను నటసింహ నందమూరి బాలకృష్ణతో 'అఖండ' సినిమా చేసి హిట్ అందుకున్నారు. అఖండలో శివుడ్ని, శివభక్తితోపాటు బాలయ్య తన నటవిశ్వరూపాన్ని మరోసారి అఖండ సినిమాతో నిరూపించారు. ఈసినిమా సీక్వెల్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే కొన్ని నెలల క్రితం అఖండ2 కచ్చితంగా ఉంటుందని బాలయ్య ప్రకటించారు కూడ. ఈనేపథ్యంలో ఈసినిమా షూటింగ్ పై ఓ రూమర్ నడుస్తోంది.. అక్టోబర్ నుంచి ఈసినిమాపూజా కార్యక్రమాలు జరుపుకుని షూటింగ్‌కు వెళ్తుందనే టాక్ విన్పిస్తోంది. కాగా జూన్10న బాలయ్య పుట్టినరోజు సందర్భంగా అఖండ 2 అధికారికంగా ప్రకటించ నున్నారని టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రంలో బాలయ్య ద్విపాత్రా భినయం చేయనున్నారని అంటున్నారు. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టుగా ఈచిత్రానికి సరికొత్త స్టోరీని బోయపాటి ప్లాన్ చేశారని తెలిసింది..



## శ్రీమతిపై ఆసక్తికర ఫన్నీపోస్ట్

కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన కేజీఎఫ్ చిత్రాలతో పాన్‌ఇండియా వైడ్‌గా ఆయన ఎలాంటి క్రేజ్‌ను సొంతం చేసుకున్నారో తెలిసిందే.. మరి ఇప్పటికీ అదే గెటప్‌లో ఉన్న యష్ తన తదుపరి చిత్రం చేయటానికి రెడీ అవుతున్నారు. ఇక ఈ అవైటెడ్ ప్రాజెక్టు స్టార్ట్ కావటానికి టైం తీసుకోనుండగా, ఈ గ్యాప్‌ను తన ఫ్యామిలీతో హ్యాపీగా గడుపుతున్నా రాయన.. తాజాగా తన భార్యపై ఓ ఆసక్తి కరమైన ఫన్నీ పోస్ట్‌ను షేర్ చేశారు. దీంతో ఫాలోవర్స్‌కు హ్యాపీ మూమెంట్ అందించారు. మరో ఓ రోడ్‌పై నడుస్తూ నా భార్య నాతో నడిచేటపుడు అనుకునేది ఒకటి..కానీ అయ్యేది ఒకటి అంటూ రెండు ఫొటోలు పెట్టారు.. కానీ రియాలిటీ ఏంటంటే ఇద్దరం కలిసి తమ పిల్లలు ఒకొకరిని మోస్తూ నడుస్తామని ఇంకో పిక్‌తో షేర్ చేసి ఈ ఫన్నీ మూమెంట్‌ని తాను షేర్ చేశారు.. దీంతో ఈఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.



## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం శాకుంతలం.. ఈచిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహించిన సంగతి విదితమే. .ఈచిత్రం థియేటర్లలో విడులైంది.. తాజా సమాచారం ప్రకారం శాకుంతలం అమెజాన్ ప్రైమ్ వీడియోలో మే 12నుంచి ప్రసారం కానుం




దని తెలిసింది.. ప్రైమ్ వీడియో నుంచి అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు. శాకుంతలం చిత్రంలో అల్లు అర్జున్‌కుమార్తె అల్లు అర్హఅర్జున్ తొలిసారిగా వెండితెరపై ఎంట్రీ ఇచ్చింది. . ఈచిత్రం లో మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, ఆదితి బాలన్, గౌతమి, అనన్య నాగళ్ల, అల్లు అర్హా, కబీర్ దుహన్ సింగ్ ముఖ్యపాత్రల్లో నటించారు..మణిశర్మ సంగీతం అందించారు.

## లియో సెట్స్‌లో మలయాళ నటి జాయిన్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, సక్సెస్‌ఫుల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్‌ప్యాక్డ్ చిత్రం లియో.. ఈ బిగ్గీలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈచిత్రం కొత్త షెడ్యూల్ చెన్నైలోజరుగుతోంది.. మలయాళ నటి శాంతి మాయాదేవి ఆదివారం



చెన్నైలో లియో సెట్స్‌లో జాయిన్ అయినట్టు సమాచారం.. లోకేష్ కనగరాజ్‌తో దిగిన సెల్ఫీని కూడ ఆమె షేర్ చేసింది.. ప్రియా ఆనంద్ , సంజయ్ దత్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్, అర్జున్, మాథ్యూ థామస్, మన్సూర్ ఆలీ ఖాన్, తదితరులు నటిస్తున్నారు.. సెవెన్ స్క్రీన్ స్టూడియోస పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. లియో చిత్రం ఈ ఏడాది అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# వేడిలో ధరించాల్సిన దుస్తులు..



వేడిలో బయటికి వెళ్లాల్సి ఉంటుంది. ధరించాల్సిన దుస్తులను అప్పటికప్పుడు ఎంపిక చేసుకోవాలంటే సమయం సరిపోకపోవచ్చు. దీనికి పరిష్కారం వార్డ్‌రోబ్‌ను వేసవికి తగ్గట్లుగా సర్దుకోవడమే అంటున్నారు నిపుణులు.

**లేత వర్ణాలు..** ఈ ఎండల్లో తెలుపు లేదా లేతవర్ణాల దుస్తులను ఎంచుకుంటే మంచిది. సిల్కు దుస్తులను ఈ సీజన్ పూర్తయ్యేవరకు పై అరల్లో సర్దుకోవాలి. వార్డ్‌రోబ్‌లో మెత్తని కాటన్ దుస్తులను చేతికందేలా కింది అరలో సర్దుకుంటే అత్యవసరంలో తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. దళసరిగా లేకుండా తేలికగా ఉండేలా పొడవు లేదా పొట్టిగా ఉండే మాక్సీలు సౌకర్యంగా అనిపిస్తాయి. మెడచుట్టూ లేస్ లేదా ఎంబ్రాయిడరీ ఉన్న లే గులాబీ, నీలం ఆకుపచ్చ, ఊదా వర్ణాల్లో స్లిప్ డ్రెసెస్ వార్డ్‌రోబ్‌లో ఉండాలి. ఈ ఎంపిక సాదాగా అనిపిస్తూనే హుందాతనాన్ని తెచ్చి పెడతాయి. చేతులకు, కింది అంచులకు రఫెల్స్ ఉండే గౌన్ల ఎంపిక సమ్మర్ స్పెషల్ అవుతుంది.

**పూల డిజైన్లు..** వేసవిలో పూల డిజైన్లు మరింత ప్రత్యేకంగా ఉంటాయి. పగటిపూట, సాయంత్రం పార్టీ, డిన్నర్‌కు లేదా పిక్‌నిక్ అవుట్‌ఫిట్స్‌గా లేత, ముదురు వర్ణాల పూలడిజైన్ల వస్త్రశ్రేణి సందర్భానికి తగినట్లుగా నప్పుతుంది. తేలికైన సిల్కుపై చిన్నచిన్న లేత, ముదురు వర్ణాల్లో పూల సెల్ఫ్ డిజైన్లతోపాటు కాటన్ ఆర్గంజాపై లేలేత వర్ణాల ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వేసిన గౌన్లు లేదా చుడీదార్ ఈ కాలానికి నప్పుతాయి. వీటిని వార్డ్‌రోబ్‌లో ప్రత్యేకంగా హ్యాంగర్స్‌కు విడివిడిగా సర్దుకుంటే అప్పటికప్పుడు సిద్ధం అవడానికి సౌకర్యంగా ఉంటుంది.

**క్లాసిక్‌గా..** పార్టీలు లేదా స్నేహితులను కలవడానికి వెళ్లేటప్పుడు నలుపు మినీ డ్రెస్ చూడటానికి క్లాసిక్‌గా కనిపిస్తుంది. స్ట్రెప్స్‌తో బాడీ స్క్వేర్ నెక్‌తో ఉన్నదాన్ని ఎంపిక చేసుకుంటే మిమ్మల్ని అందరిలో ప్రత్యేకంగా నిలుపుతుంది. వార్డ్‌రోబ్‌లో ఈ క్లాసిక్ డ్రెస్‌కు చోటివ్వడం తప్పనిసరి. మ్యాచింగ్ చెప్పులు, పొడవైన హ్యాండ్‌బ్యాగు ఈ తరహా వస్త్రశ్రేణికి అదనపు అందాన్నిస్తాయి. మృదువైన కాటన్ లోదుస్తులు, తేలికైన దుపట్టాలు, షాల్స్ ఎంపికతో వేసవిని ఉల్లాసంగా గడపొచ్చు. కాటన్ బూట్లు, కూలింగ్ గ్లాసెస్ తప్పనిసరి. ❑

# 40ల్లో పొదుపు చేయండిలా..



యుక్త వయసులో పెళ్లి, పిల్లలు, ఇంటి బాధ్యతల కారణంగా ఉద్యోగాన్ని పక్కన పెట్టేస్తాం. ఇక పొదుపు ఎక్కడ వీలవుతుంది. కానీ మనకంటూ ప్రత్యేకంగా పొదుపు చాలా ముఖ్యం. 40ల్లోకి వచ్చాక పొదుపు చేయాలనుకున్నా మంచి ఆలోచనే. దానికి కొన్ని పద్ధతులు పాటించమంటున్నారు నిపుణులు.

- ఇప్పుడు పెట్టుబడి పెట్టేందుకు చాలానే అవకాశాలున్నాయి. మార్కెట్ గురించి తెలియసజేసే వీడియోలు చూడండి. అనుభవజ్ఞుల సలహా తీసుకోండి. వాటి గురించి పూర్తి అవగాహన వచ్చాక కొద్ది మొత్తంలో మార్కెట్లో పెట్టుబడిగా పెట్టండి.
- అత్యవసరానికి కొంత డబ్బును తీసి ప్రతి నెలా పక్కన పెట్టుకోండి. ఇది తప్పనిసరిగా చేయాల్సిన పొదుపు. ఎందుకంటే అత్యవసరంగా ఏమైనా అవసరమైతే అప్పటికప్పుడు అప్పు చేయాల్సి వస్తుంది. అలా కాకుండా అందుబాటులో నగదు ఉంటే ఇబ్బంది ఉండదు.
- ఇంతకు ముందు తీసుకున్న రుణాలు, క్రెడిట్‌కార్డు, లోన్‌లు తీర్చేయాలి. లేకపోతే మీరు పొదుపు మీద దృష్టి పెట్టలేరు. ఈ వయసులో పొదుపు చేయాలే కానీ అప్పులు కాదని గుర్తుంచుకోండి.
- జీవిత బీమా తప్పనిసరిగా తీసుకోండి. కుటుంబీకులకు ఆసరాగా ఉంటుంది. అనవసరపు ఖర్చులను దాటవేయండి. అత్యవసరం అనుకున్న వాటికి మాత్రమే ఖర్చు చేయండి. వీకెండ్ ఏమైనా ప్లానింగ్ చేయాల్సి వస్తే నెల ప్రారంభంలోనే దీని గురించి ప్రణాళిక వేసుకుంటే సరి. ❑

## గుమ్మడికాయ పులుసు



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు – ఒకటిన్నర కప్పు, పచ్చిమిర్చి– ఒకటి, ఉల్లిపాయలు–రెండు, కరివేపాకు–కొద్దిగా, ఆవాలు–అరటీస్పూన్, జీలకర్ర–అర టీస్పూన్, మెంతులు–చిటికెడు, చింతపండు–రెండు టేబుల్‌స్పూన్లు, కారం– ఒక టీస్పూన్, ధనియాలపొడి – ఒక టీస్పూన్, బెల్లం–రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు – రుచికి తగినంత, కొత్తిమీర– ఒక కట్ట, నూనె – సరిపడా.

**తయారీ విధానం :** చింతపండును నీటిలో శుభ్రంగా కడిగి పులుసు సిద్ధం చేసి పెట్టుకోవాలి. ఒకపాన్‌లో నూనె వేసి కాస్త వేడి అయ్యాక ఆవాలు, జీలకర్ర, మెంతులు వేసి వేగించాలి. కరివేపాకు, పచ్చిమిర్చి వేసి మరికాసేపు వేగనివ్వాలి. ఇప్పుడు ఉల్లిపాయలు వేసి కాస్త ఉప్పు చల్లాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత గుమ్మడికాయ ముక్కలు వేసి వేగించాలి. పసుపు, కారం వేసి మరో రెండు నిమిషాలపాటు వేగనివ్వాలి. ఇప్పుడు బెల్లం, చింతపండు రసం పోసి కలియబెట్టాలి. చిన్న మంటపై మరగనివ్వాలి. పులుసు మరుగుతున్న సమయంలో ధనియాల పొడి వేయాలి. రుచి చూసి తగినంత ఉప్పువేసుకోవాలి. చివరగా కొత్తిమీర చల్లి దింపుకొంటే ఘుమఘుమలాడే గుమ్మడికాయ పులుసు రెడీ. ❑


## కైలాస పర్వతం



దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉంటుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనాలు ఉంటా యి. ఆ సింహాసనాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలందుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవతలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసిస్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుం ది. ఆ నదిలోకి దిగేందు కు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉం టాయి. యక్ష, గం ధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా స్నాన పానాలను చేస్తుంటారు. మందాకినీ నదికి ఉత్తరభాగంలోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయిగా విహరిస్తుంటాడు అని లింగ పురాణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

ఆధ్యాత్మికం

# వెనుదిరగని తత్వమే విజేతగా..



**ఉన్నచోటే ఉండిపోవాలనుకునే తత్వం కాదామెది. స్వతంత్రంగా ఎదగాలనుకున్నారు. అవాంతరాలూ, అడ్డంకులూ ఎన్ని ఎదురైనా.. ముందుకే సాగారు. అవసరాన్ని బట్టి.. వ్యాపారవేత్త, లాయరు, డ్రైవరుగా మారిపోయారు. పరిస్థితి ఏదైనా వెనుదిరగని ఆ తత్వమే ఆమెను విజేతగా నిలబెట్టింది. తనే సుధార్చన.. ఆ ప్రయాణం ఆమె మాట్లోనే...**

జీవితంలో నాకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆశ, అనుకున్న పని పూర్తి చేయడానికి ఎంతటి కష్టానికైనా వెనుకాడని తత్వమే నన్ను వ్యాపారవేత్తగా నిలబెట్టాయి. మాది విజయనగరం జిల్లా, కాత్తపాలెం. డిగ్రీ పూర్తవగానే పెళ్లయ్యింది. మావారు కోటి. మాకిద్దరు పిల్లలు. ఇంజినీరింగ్ చేస్తున్నారు. జీవితం హాయిగా సాగిపోతున్నా.. ఏదో అసంతృప్తి స్వయం కృషితో ఎదిగినవారికే జీవితం విలువ తెలుస్తుందని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. అదే నాకు సొంతంగా ఏదైనా చేయాలన్న కోరికను కలిగించింది. ఎన్నో మార్గాలు అన్వే షించా. దుస్తుల వ్యాపారం ఆకర్షించడంతో ఇంట్లోనే కుటుంబ సభ్యులు ఇచ్చిన రూ.50 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలు పెట్టా. తక్కువ వ్యవధిలోనే గుర్తింపూ వచ్చినా.. ఎక్కడో, ఎవరో తయారు చేసిన వాటిని అమ్మడంలో నా ప్రత్యేకత ఏముంది అనిపించి ఆలోచనలో పడ్డా.

**రెండో అడుగు...**

ప్లాస్టిక్ వస్తువుల నిషేధం జోరుగా సాగుతోంది. ప్రత్యామ్నాయాలపై దృష్టిపెడితే భవిష్యత్తు బాగుంటుందని పేపరు ప్లేట్లను తయారు చేద్దామనుకున్నా. శిక్షణనీ తీసుకున్నా.

సంస్థ ఏర్పాటుకి రెండెకరాల భూమిని కొని, రుణం తీసుకుని ఉత్పత్తి మొదలుపెట్టా. కొంతమంది మహిళలకు ఉపాధినీ కల్పించా. కానీ, దీంతో వీరందరికీ ఏడాదంతా పనులు చూపించడం అసాధ్యం. అందుకే మరో వ్యాపారాన్నీ చేయాలనుకున్నా. మా ప్రాంతం నుంచి ఏటా దేశవిదేశాలకు మామిడి కాయలూ, పండ్లూ ఎగుమతి అవుతాయి. వాటి ప్యాకింగ్‌కి అట్టపెట్టెలు ఢిల్లీ, విశాఖ వంటి చోట్లే దొరకడం గమనించా, స్థానికంగా తయారు చేసే గిరాకీతోపాటు రైతులకూ చార్జీలు కలిసొస్తాయని తయారీ ప్రారంభించా. చుట్టుపక్కల ప్రాంతాల రైతుల నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు మొదలయ్యాయి. గత అప్పులన్నీ తీరడమే కాదు. ఆదాయమూ మొదలైంది. ప్రస్తుతం రూ.కోటి వరకూ వ్యాపారం చేస్తున్నా. తాజాగా ఎంఎస్ ఎంఈ యువ పారిశ్రామికవేత్త పురస్కారాన్ని అందుకోవడం మరచిపోలేని అనుభవం.



**కష్టాలు ఎదురైనా...** ఇప్పుడంతా సవ్యంగా సాగుతోంది కానీ.. పరిశ్రమ ప్రారంభంలో ఇబ్బందులెన్నో! రూ.50 లక్షలతో మెషినరీ బుక్ చేస్తే.. సంస్థ సకాలంలో యంత్రాలనే ఇవ్వకపోగా ఏకంగా చేతులెత్తేసింది. దీంతో కోర్టును ఆశ్రయించాను. కొన్నాళ్లయ్యాక కేసు గెలవలేమంటూ నా తరపు న్యాయవాది వెనకడుగు వేశారు. నావైపు న్యాయం ఉంది. కచ్చితంగా గెలవగలననే ధైర్యం నాది. అందుకే నా కేసు నేనే వాదించుకుంటానని జడ్జి అనుమతి తీసుకున్నా. సాక్ష్యాధారాలను చూపించి కేసు గెలిచా. నా యంత్రాలు నేను దక్కించుకున్నా. అంతటితో అయిపోలేదు. తీరా వాటిని బిగించాక నిపుణులు శిక్షణ తీసుకొని నేను మొదటి కార్మికురాలినయ్యా. తర్వాత ఇంకొందరికి నైపుణ్యాలు నేర్పి పని మొదలుపెట్టా. కాస్త గాడిలో పడ్డామనుకోగానే కరోనా! ఎక్కడి పనులక్కడే ఆగిపోయాయి. అయినా నిబ్బరం కోల్పోలేదు.

దీన్నుంచీ గట్టెక్కడానికి కలెక్టర్ అనుమతితో తయారీ కొనసాగించా. కానీ సరకుని గమ్యస్థానానికి చేర్చేందుకు డ్రైవర్లు దొరకలేదు. ఈ సారి డ్రైవర్ లవతారం ఎత్తా, ఐషర్, బొలేరో వాహనాలను నడుపుతూ పండ్ల పెట్టెలను గమ్యస్థానానికి చేర్చాను. ఎలాగైతేనేం నేననుకున్న మార్గం మొండిగా సాగుతూ మరో 20 మంది మహిళలకు కల్పిస్తుండటం గర్వంగా అనిపిస్తుంఇ. కష్టాలెదురయ్యాయని ప్రయాణం ఆపొద్దు. మరింత పట్టుదలతో సాగితే విజయం సాధ్యమే. అందుకు నేనే ఉదాహరణ. ❑

## చెలి చిట్కా

గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑



# పూల కోసం బ్యాగులు









టీపాయి, భోజనబల్లపై పెట్టిన ఈ బ్యాగులను చూస్తే అప్పుడే మార్కెట్ నుంచి పూలను కొనొక్కొచ్చి అక్కడ పెట్టినట్లు అనిపిస్తుంది కదూ. ఇవన్నీ సంచుల్లా కనిపించే అందమైన పూలకూజాలు. రంగురంగుల గులాబీలు, చామంతులు, వర్ణబరితమైన తులిప్‌లు, జర్బెరాలతో నిండుగా కనిపిస్తూ ఎక్కడుంచినా చాలు. ఆ చోటంతా అందం పరుచుకుంటుంది. అలాగే చేప పిల్లలు కదలాడుతూ.. నిజమైన అక్వేరియంలా ఉన్న పరాదర్శకమైన బ్యాగులు కూడా ఫవర్‌వాజ్‌లే. ఇటికి కొత్తదనాన్నిస్తున్న ఈ బ్యాగులన్నీ భలేగున్నాయి కదూ.













# చిన్నప్పటి నుంచే వక్తలుగా..

చిన్నారులకు చిన్న ప్పటి నుంచే ప్రసంగ నైపుణ్యాలను నేర్పిం చాలంటున్నారు నిపుణులు. అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు. ఎలా శిక్షణనివ్వాలో చెబుతున్నారిలా.



**రాయడంలో...** మనసులోని ఆలోచనలు వ్యక్తీకరించడం చిన్నారులకు రావాలి. ఇందుకోసం ముందుగా తమ అభిప్రయాయా లను ఓ కాగితంపై వరుసగా రాయమని చెప్పాలి. ఇలా చేస్తే సరైన పదాలు వినియోగించడం అలవడుతుంది. చిన్న చిన్న పొరపాట్లున్నా విమర్శించకూడదు. ప్రశంసించి సరైన పదాలుంటే మరింత బాగుంటుందని చెప్పాలి. అలా కొత్త పదాలను నేర్పాలి. ఆ తర్వాత ఆ వ్యాసాన్ని చూస్తూ చూదవడం కాకుండా మాట్లాడుతున్న ట్లు చెప్పేలా నేర్పాలి. అదే ప్రసంగం అని చెప్పాలి. ఇలా చేస్తుంటే వారి ఆలోచనలను ఇతరులెం దుట స్పష్టంగా, సూటిగా చెప్పడానికి సంకో చించరు. ఇది వారికి మంచి వ్యాయామంలా మారుతుంది.

**పలు రకాలుగా.. వేదిక ఏదైనా సరే..** అందరినీ నవ్వించేలా, అలాగే అసలైన విషయాన్ని వారికి చేరవేసేలా మాట్లాడటం ఓ కళ అని పిల్లలకు తెలియజేయాలి. ప్రసంగం మధ్యలో సందర్భోచితంగా ఓ కథను చెప్పడం నేర్పాలి. అలా ఓ ప్రసంగంలో పలు రకాల హావభావాలుండాలనే నియమం ఉంటుందని అవగాహన కలిగించాలి. ఇందుకోసం సమయం ఉన్నప్పుడల్లా వారితో కథలు చెప్పించాలి. ఇది మాట్లాడే నైపుణ్యాలను పెంచుతుంది. ఇవన్నీ భయాన్ని దూరం చేసి ఎంతమంది ఎదుటైనా ధైర్యంగా మాట్లాడగలిగేలా చేస్తాయి.

**ఇంటికే..** కొందరు పిల్లలు ఇంట్లో అందరి ఎదుట గట్టిగా, ధైర్యంగా మాట్లాడతారు. తీరా బయటకెళ్లేసరికి భయం ఆవరిస్తుంది. లేదా సిగ్గుపడుతూ వెనుకడుగు వేస్తుంటారు. ఇటువంటి వారికి రోజూ చిన్న వ్యాయామంగా స్నేహితుల ముందు ఏదైనా ఒక విషయంపై మాట్లాడమని చెప్పాలి. ఆ అంశంపై ముందుగా వివరాలు సేకరించడం నేర్పాలి. నిర్ణీత సమయం అని లేకుండా సరదాగా సాగేలా చూస్తే చాలు. క్రమేపీ వారిలో కూడా భయం పోతుంది. మంచి వక్తలుగా మారతారు. ❑

# వేసవిలో తాటి ముంజల మేలు


వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్ల వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. అలాగే వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని తమిళంలో 'నుంగు' నా అంటారు. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ యాపిల్ అని కూడా అంటారు ఎండాకాలం ప్రారభం కాగా తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శనమిస్తాయి. మరి శరీరాన్ని చల్లబరిచే ఈ తాటి ముంజుల్లో ఉండేపోషకాలు. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. అవేంటో తెలుసుకుదాం..

**చలువ కోసం ...** ఈ పండు క్యాలరీలు తక్కువ మొత్తంలో, శరీరానికి కావాల్సిన శక్తి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తూంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే.

**డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం...** ఎండాకాలంలో ఎన్ని నీళ్లుతాగినా అది చెమట రూపంలో బయటికి వెళ్లిపోయి డీహైడ్రేట్ అయిపోవడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను ఇవి బ్యాలన్స్ చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

**గర్భిణులకూ మంచిదే...** ప్రెగ్నెన్సీ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాక పోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలి తంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి ఈ పండ్లు.

**బరువునూ తగ్గిస్తాయి..** తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ,బిసి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటి లో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.



**విషపదార్థాలు మాయం...** తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది.

**క్యాన్సర్ల నుంచి...** తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజులు కీలక పాత్ర పోషిస్తాయి.

**అలసట దూరం...** వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట కూడా పట్టేస్తుంది. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం.. తాటి ముంజల్ని తినడం.

**పొట్టు తీయకుండా తినాలి. ..**చాలా మంది ముంజలపైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. వేసవిలో మాత్రమే దొరికే తాటి ముంజల వల్ల ఎన్నో ఉపయో గాలున్నాయి. ❑

# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొంటున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్ధిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు. కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికోలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్ధిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్, అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్ట్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్దిమంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్ జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.

## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలీబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉడు. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగదారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రిబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

## లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.





## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి



మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహభాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.

## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.





# వాణిజ్యం

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.





## చాట్‌జిపిటీకి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృష్టిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జ్ఞానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తివంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారాలను చూపారన్నారు.





## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతుగల బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.